# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
10-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:23

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


కాంగ్రెస్ ప్రభుత్వం పై గట్టిగానే పోరాటం చేస్తోంది బిఆర్ఎస్. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చూపిస్తూ అవినీతి జరిగింది అంటూ బిఆర్ఎస్ అగ్రనేతలు విమర్శలు గుప్పిస్తుంటారు. అయితే ఈ క్రమంలో ఆరోపణలకు సంబంధించిన మూలాలు వెతికితే మాత్రం అవి బిఆర్ఎస్ హయాంలో జరిగినవి అని వెలుగు చూస్తుండడం గులాబీ పార్టీ మెడకు చుట్టుకుంటుంది. ప్రభుత్వంపై బురదజల్లే క్రమంలో ఆయా నిర్ణయాలు, ఒప్పందాలు తమ హయాంలోనే జరిగాయన్న విషయాన్ని విస్మరిస్తుండడంతో ప్రధాన ప్రతిపక్షం ఆత్మరక్షణలో పడాల్సి వస్తోంది. ఇందుకు చక్కటి ఉదాహరణ నాదర్ గుల్ భూములు.



## 'నాదర్ గుల్' ఆరోపణలు

# రివర్స్!

బిఆర్ఎస్ హయాంలోనే ఈ భూముల వ్యవహారం శ్రీకారం

ఇప్పుడు కేవలం కొనసాగింపు మాత్రమే

అడ్డగోలుగా ఆరోపణలు చేసి అడ్డంగా బుక్కైన గులాబీ పార్టీ నేతలు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**



వివరాలు బయటపడిన వైనం.. నాదర్ గుల్ భూముల విషయంలో భారీ కుంభకోణం జరిగిందని బిఆర్ఎస్ పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. కానీ ప్రభుత్వ వర్గాలు పాత రికార్డులను బయటపెట్టాయి. సదరు భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ప్రక్రియ, దానికి సంబంధించిన ఫైళ్ళ కదలిక అంతా బిఆర్ఎస్ అధికారంలో

మిగతా 2లో

# బిజెపికి కొత్త తలనొప్పి!

ముస్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఫండ్ పక్కదారి

హై కమాండ్ సమగ్ర దర్యాప్తు

సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం

తెలంగాణ బిజెపికి కొత్త తలనొప్పులు ప్రారంభం అయ్యాయి. మున్సిపల్ ఎన్నికల నిధుల గోల్ మాల్ వ్యవహారం ఆ పార్టీని కలవరపెడుతోంది. ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర పార్టీ నుంచి భారీగా నిధులు పంపినట్లు సమాచారం. అయితే ఈ నిధులు క్షేత్రస్థాయిలో అభ్యర్థులకు చేరకుండా భారీగా మధ్యలోనే గోల్ మాల్ అయ్యా యంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**
చాలామంది అభ్యర్థులకు అందాల్సిన ఆర్థిక సాయం విషయంలో కొందరు కీలక నేతలు చేతివాటం ప్రదర్శించారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పార్టీ శ్రేణుల్లో కూడా అసహనం తెప్పిస్తున్నాయి.

**అభ్యర్థులకు చేరని డబ్బు**

రెండు నెలల కిందట తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో బిజెపి అభ్యర్థులు అన్నిచోట్ల పోటీ చేశారు.

మిగతా 3లో

## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

భారీగా పోలింగ్ శాతం నమోదు

అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతం

## కెసిఆర్‌తో కలసి రాష్ట్రం కోసం పనిచేస్తా

కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు చింతిస్తున్న జనం

27 నెలలుగా కాంగ్రెస్‌లో క్షోభ అనుభవించాను


జాయతీయ స్థాయిలో బిజెపి..

రాష్ట్రంలో కెసిఆర్ బెటర్

కాంగ్రెస్ పాలన చూశాక బిఆర్ఎస్ నయమన్న భావనలో ప్రజలు

మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటన



**జగిత్యాల,(క్రైమ్ మిర్రర్):** తాను భారత రాష్ట్ర సమితిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక

మిగతా 3లో



# రావాలి జగన్ కావాలి మావిగన్!

కొత్త నినాదంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలు.. వ్యతిరేక ప్రచారానికి చెక్ పెట్టేందుకే..

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** మావిగన్ రాజధాని ప్రతిపాదన విషయంలో ఎన్ని రకాలు విమర్శలు వచ్చిన తగ్గేదేలే అంటూ

మిగతా 2లో

## పొంగులేటి కాదు.. పొంగులూటీ

బాంబులు పేలుతాయన్న బాంబులేటి

అవినీతిని దాచిపెట్టేందుకు నానా తంటాలు

క్రషర్‌లో జరిగిన అవినీతిని సిఎం స్వయంగా చెప్పారు

నాదర్‌గుల్ భూములు ప్రభుత్వానివైతే ..హైడ్రా ఎందుకు వెళ్లలేదు

గొల్లపల్లి రిజర్వాయర్ వ్యతిరేక రైతులకు హరీష్ సంఘీభావం

**వనపర్తి,ఏప్రిల్9 (క్రైమ్ మిర్రర్):** పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే

మిగతా 3లో

## మూడు రాజధానులంటూ రుషికొండను మింగారు

ఇప్పుడేమో మావిగన్ పేరుతో జోకర్‌గా మారారు

వైఎస్సార్ పేరు తప్ప ఆయన ఆశయాలను తుంగలో తొక్కారు

జగన్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన వైఎస్ షర్మిల



## రాజ్యసభ సభ్యుడిగా చింతకాయల విజయ్

పెద్దల సభకు అయ్యన్నపాత్రుడు కుమారుడు

సీనియారిటీ, సిన్సియారిటీకి పెద్ద పీఠ వేసిన చంద్రబాబు

లోకేష్ సైతం సానుకూలముద్ర

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి మొదలైంది. జూన్లో ఏపీ నుంచి నలుగురు పదవీ విరమణ చేయనున్నారు. వారి స్థానంలో కొత్త వారి ఎంపిక అనివార్యంగా మారింది. అయితే టిడిపికి రెండు, జనసేనతో పాటు బిజెపికి ఒక్కో పదవి కేటాయించనున్నట్లు సమాచారం. టిడిపి నుంచి పదవీ విరమణ చెందుతున్న సానా సతీష్ కు మరోసారి ఛాన్స్ ఇవ్వనున్నారు. ఇంకో పదవి మాత్రం సీనియర్ నేత, స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్ కు ఖరారు చేసినట్లు ప్రచారం నడుస్తోంది.

మిగతా 3లో

# జగన్ కోసం ఏడ్చిన బొత్స!

రాజశేఖర్ రెడ్డి మరణం వెనుక జగన్ ఉన్నారని గతంలో ఆరోపణ

టిడిపి మంత్రి నుంచి ఇదే ప్రస్తావన రావడంతో భావోద్వేగానికి గురైన సీనియర్ నేత

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** సాధారణంగా మగవారు ఏడిస్తే పెద్దగా బాగుండదు. చూడలేం కూడా. అటువంటిది సమాజంలో పేరు మోసిన వారు ఏడిస్తే బాగుండదు.



# తెలంగాణ కాంగ్రెస్‌కు కీలక బాధ్యతలు!

కేరళలో సానుకూల ఫలితాలు వస్తే ఏఐసీసీలో నలుగురు నేతలకు చోటు

జాతీయ స్టార్ క్యాంపెయినర్ గా రేవంత్ రెడ్డి ..మల్లికార్జున్ ఖర్గే నిర్ణయం






# తెలంగాణ కాంగ్రెస్‌కు కీలక బాధ్యతలు!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** కేరళలో యుడిఎఫ్ వైపే మొగ్గు కనిపిస్తోంది. ఒపీనియన్ పోల్స్, ప్రీ పోల్స్ లో అధికార ఎల్డీఎఫ్కు ఇబ్బందికర పరిస్థితులు తప్పవని తేలింది. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యు డి ఎఫ్ విజయం సాధిస్తే మాత్రం దేశవ్యాప్తంగా పరిణామాలు శరవేగంగా మారే అవకాశం ఉంది. అక్కడ కాంగ్రెస్ గెలుపుతో తెలంగాణ హస్తవాసి పనిచేస్తుందని ఏఐసీసీ ఒక నమ్మకానికి వచ్చే అవకాశం ఉంది. కేరళ శాసనసభ ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత మార్పులు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ నేతలకు జాతీయ కమిటీలు ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయంపై తెలంగాణ పిసిసికి హై కమాండ్ నుంచి స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది.

**కేరళలో విస్తృత ప్రచారం..**

కేరళలో స్టార్ క్యాంపెయినర్ గా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిలిచారు. ఇతర మంత్రులు సైతం విస్తృతంగా ప్రచారం చేశారు. ముఖ్యంగా కేరళ సీఎం పినరాయి విజయన్, రేవంత్ రెడ్డి ల మధ్య జరిగిన మాటల యుద్ధం జాతీయ స్థాయిలో చర్చకు దారితీసింది. సీఎం రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు యూడిఎఫ్ కూటమికి ప్లస్ గా నిలుస్తున్నాయి. అందుకే ఇప్పుడు కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడిఎఫ్ అధికారంలోకి వస్తే అది తెలంగాణ నేతల వ్యూహాలకు దక్కిన విజయంగా ఏఐసీసీ గుర్తించే



ఛాన్స్ ఉంది. ముఖ్యంగా తెలంగాణలో కాంగ్రెస్ అనుసరించే ఫార్ములాను దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు ఆ పార్టీ సిద్ధపడుతుంది. అధికారంలోకి రావాలనుకుంటున్న ప్రతి రాష్ట్రంలోనూ ఆరు గ్యారెంటీలు, ఇతర ప్రభుత్వ పాలసీలపై ప్రచారం చేయడానికి ప్రత్యేక టీం ను తెలంగాణ నుంచి ఎంపిక చేసుకునే అవకాశం ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ కాంగ్రెస్ అనేది కీలకంగా మారనుందన్నమాట.

**ప్రత్యేక బృందం ఏర్పాటు..**

కేరళ ఫలితాల అనంతరం ఏర్పాటు చేసే ఏఐసీసీ సమన్వయ కమిటీల్లో తెలంగాణకు చెందిన కనీసం నలుగురు నేతలకు చోటు దక్కే అవకాశం ఉంది. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక తరహాలో తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా ప్రదర్శించడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయనున్నారు. కేరళ ఫలితాలు సానుకూలంగా వచ్చిన మరుక్షణం తెలంగాణ నేతల ఆధ్వర్యంలో ఈ బృందం ఏర్పాటు కానుంది. మరోవైపు రేవంత్ రెడ్డి కేవలం తెలంగాణ సీఎం గానే కాదు.. దేశంలో కాంగ్రెస్ పార్టీ తరపున జాతీయ క్యాంపెయినర్ గా మారనున్నారు. ఈ విషయంలో మల్లికార్జున ఖర్గే ప్రత్యేక వ్యూహంతో అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**నేతల ప్రచారానికి సానుకూల ఫలితాలు**

గతంలో కర్ణాటక ఎన్నికల సమయంలో పిసిసి అధ్యక్షుడి హోదాలో సీఎం రేవంత్ రెడ్డి, సీఎల్పీ లీడర్ గా భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అప్పట్లో కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు తమ వంతు పాత్ర పోషించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో కూడా తెలంగాణ మంత్రులు ప్రచారం చేశారు. అక్కడ కొంత కాంగ్రెస్ పార్టీకి సానుకూలత వచ్చింది. ప్రస్తుతం కేరళలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రచారం చేశారు. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుసరించిన విధానాలను ఒక వ్యూహం ప్రకారం అక్కడ అమలు చేస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి వీడియోలను ఆయా రాష్ట్రాల భాషల్లోకి అనువదించి ప్రచారం చేస్తున్నారు. ఇవి మంచి ఫలితాలు ఇస్తాయని జాతీయ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. అయితే ముందు తెలంగాణ కాంగ్రెస్ సేవలను ఏఐసీసీ స్థాయిలో వాడుకోవాలని హైకమాండ్ భావిస్తోంది.

# జగన్ కోసం ఏడ్చిన బొత్స!

అలాగని భావోద్వేగాన్ని ఎవరు ఆపలేరు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ ఏడ్చారు. అయితే అదేదో బాధతో కాదు. టిడిపి మంత్రి కింజరాపు అచ్చెనాయుడు ఒక ఆరోపణ చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం వెనుక జగన్మోహన్ రెడ్డి ఉన్నారని బొత్స సత్యనారాయణ గతంలో అనుమానించారన్నది ఆయన ఆరోపణ. దీంతో ప్రెస్ మీట్ పెట్టిన బొత్స ఒక్కసారిగా రోదిస్తూ మాట్లాడారు. అయితే తనపై వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించలేదు. దానికోసం ఆయన ప్రస్తావించలేదు. ఏదో ముఖానికి అడ్డం పెట్టుకొని కన్నీటి పర్యంతమవుతూ కనిపించారు. అయితే బొత్స పై ఇలా టిడిపి మంత్రి ఆరోపణలు చేసిన మరుక్షణం విశాఖలో ప్రెస్ మీట్ పెట్టారు. అయితే ఆ ఆరోపణపై ఖండించలేదు కానీ.. ఏదో బాధ పడుతున్నట్టు చూపించి మమ అనిపించేశారు.

**జగన్మోహన్ రెడ్డిని సీరియస్ గా తీసుకోని సీనియర్లు**

జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని వ్యతిరేకించారు. అప్పట్లో మంత్రులుగా ఉండేవారు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు లాంటివారు. జగన్మోహన్ రెడ్డి ని పెద్దగా సీరియస్ గా తీసుకోలేదు. అసెంబ్లీ వేదికగా ఈ ఉత్తరాంధ్ర నాయకులు జగన్మోహన్ రెడ్డి తో పాటు విజయమ్మపై కూడా ఆరోపణలు చేశారు. చివరకు షర్మిలను కూడా విడిచిపెట్టలేదు. ఎందుకంటే అప్పట్లో కాంగ్రెస్ పార్టీ అంతలా ఉండేది బలంగా. అసలు కాంగ్రెస్ పార్టీ బలం తగ్గుతుందని ఊహించలేదు. ఆ ఆలోచనతోనే జగన్మోహన్ రెడ్డి గుడ్డిగా వ్యతిరేకించారు. అయితే ఈ ఇద్దరే కాదు స్వయానా బాబాయ్ అయిన వివేకానంద రెడ్డి కూడా జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలంగా వ్యతిరేకించారు. అటు తర్వాత జాతీయస్థాయిలో కాంగ్రెస్ బలహీన పడటం, రాష్ట్ర విభజనతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సైతం కాంగ్రెస్ పార్టీకి డ్యామేజ్ జరగడం జరిగిపోయింది. దీంతో జగన్మోహన్ రెడ్డి నాయకత్వానికి జై కొట్టక తప్పలేదు ఈ నాయకులంతా. అయితే అప్పట్లో బొత్స సత్యనారాయణ జగన్మోహన్ రెడ్డి విషయంలో దారుణంగా మాట్లాడారు. రాజశేఖర్ రెడ్డి మరణం వెనుక జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆయన కుటుంబమంతా ఉందన్న అనుమానాలు కూడా వ్యక్తం చేశారు.

## టీడీపీ మంత్రి సంచలన ఆరోపణలు..

రాజకీయాలు ఎప్పుడు ఒకేలా ఉండవు కాబట్టి ఈరోజు.. నాటి పరిస్థితులను గుర్తు చేసుకుంటూ టిడిపి మంత్రి కింజరాపు అచ్చెనాయుడు దీనిపైనే అనుమానం వ్యక్తం చేశారు. నాడు రాజశేఖర్ రెడ్డి మరణం వెనుక ఆయన కుమారుడితో పాటు కుటుంబ సభ్యుల హస్తం ఉందని స్వయంగా బొత్స సత్యనారాయణ వ్యక్తం చేసిన అనుమానాన్ని గుర్తు చేశారు. అసలే అనారోగ్యంతో, ఆపై రాజకీయంగా సంక్లిష్ట పరిస్థితుల్లో ఉన్న బొత్స సత్యనారాయణ ఈరోజు మీడియా ముందుకు వచ్చారు. తాను రాజశేఖర్ రెడ్డి మరణం పై జగన్మోహన్ రెడ్డి పై ఆరోపణలు చేయలేదని నేరుగా ప్రస్తావించలేకపోయారు. మీడియా ముందుకు వచ్చి ఏడుస్తున్నట్టు కలరింగ్ ఇచ్చారు. కనీసం ఆ ఘటనపై స్పందించలేదు కూడా. అయితే బొత్స కు వేరే పొలిటికల్ ఆప్షన్ లేదు. అందుకే టిడిపి మంత్రి నుంచి వచ్చిన ఆరోపణ ఎక్కడ నిజం అని తెలిసి జగన్మోహన్ రెడ్డి పక్కన పెడతారో నన్న భయం ఆయనలో కనిపించింది. అంతకుమించి ఏమీ అనిపించలేదు కూడా. కచ్చితంగా జగన్మోహన్ రెడ్డిని చాలా తక్కువ చేసి చూశారు. అంత సీన్ లేదు కూడా అని భావించారు. తీరా 2014 ఎన్నికల్లో 67 అసెంబ్లీ సీట్లతో బలమైన ప్రతిపక్షంలోకి రావడం తర్వాతే బొత్స వైసీపీలో చేరారు. అయితే ఇప్పుడు టిడిపి నుంచి ఆ విమర్శ రావడంతో ఎక్కడ జగన్మోహన్ రెడ్డి తనను పక్కన పెడతారని భావించి ఈ దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని పొలిటికల్ వర్గాల్లో సెటైర్లు పడుతున్నాయి.

# మూడు రాజధానులంటూ రుషికొండను మింగారు

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** వైఎస్సార్ తన జీవిత కాలం వ్యతిరేకించిన బీజేపీకి దత్తపుత్రుడుగా జగన్ మారారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు షర్మిల షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇదేనా వారసత్వం అంటే అని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో మూడు రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి సొంతానికి ప్యాలెస్‌లు కట్టుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా జగన్ మిగిలారని సెటైర్లు గుప్పించారు. సంక్షేమానికి సారథి దివంగత నేత వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన ప్రతీ పథకం ప్రజల కష్టం, కన్నీళ్ల నుంచి పుట్టిందేనని వ్యాఖ్యానించారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ నాయకుడు, మా నాన్న వైఎస్సార్ ప్రజాప్రస్థానం తెలుగు ప్రజల గుండెల్లో ఈరోజుకి పదిలమని షర్మిల చెప్పుకొచ్చారు. ఏప్రిల్ 9, 2003లో చేవెళ్ల నుంచి ఇచ్చాపురం దాక ప్రజాహితమే పరమావధిగా వైఎస్సార్ చేపట్టిన1457 కిలోమీటర్ల పాదయాత్ర సాగిందని తెలిపారు. ఈ పాదయాత్రకు 23 ఏళ్లని చెప్పారు. వారసులమని చెప్పుకునే జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ పేరును వాడుకున్నారు తప్పితే.. ఆయన ఆశయాలకు వారసులు ఎందుకు కాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. వైసీపీలో నిజంగా వైఎస్సార్ ఐడియాలజీ ఉంటే జగన్ సీఎం అయ్యాక కూడా వైఎస్సార్ జలయజ్ఞాన్ని ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. 'మాట తప్పం మడమ తిప్పం' అనే వైఎస్సార్ లైన్ వాడుకోవడం తప్పిస్తే, పూర్తి మద్యపాన నిషేధమని మాట ఇచ్చి, కల్తీ మద్యం అమ్మి 'ఓన్లీ క్యాష్' మాఫియా ఎందుకు చేశారని షర్మిల ప్రశ్నించారు. వారసులమని చెప్పుకొనే జగన్ కేవలం వైయస్సార్ పేరును మాత్రమే వాడుకున్నారని వైఎస్ షర్మిల విమర్శించారు. వైఎస్ఆర్ ఆశయాలకు జగన్ వారసులు కాలేదని ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్ భావజాలం ఉంటే జలయజ్ఞం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.'వైఎస్ఆర్ వ్యతిరేకించిన భాజపాకి దత్తపుత్రుడిగా ఎందుకు మారారు? ఎస్సీలు, క్రైస్తవులపై దాడులు జరుగుతుంటే మౌనంగా ఎందుకున్నారు? మూడు రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి ప్యాలెస్‌లు కట్టారు. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా మిగిలారు. వైయస్సార్ హయాంలో రాష్ట్రంలోనే ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే మౌనంగా ఎందుకున్నారని షర్మిల ప్రశ్నించారు.

# 'నాదర్ గుల్' ఆరోపణలు రివర్స్!

ఉన్నప్పుడే పూర్తయ్యాయని తేలింది. ప్రస్తుతం జరిగినది కేవలం తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన కొనసాగింపు చర్యలే. దీంతో ఇప్పుడు గులాబీ పార్టీ ఆరోపణలు గాలిలో కలిసిపోయాయి. చివరకు ఈ అంశంపై నోరు మెదపలేని పరిస్థితి ఆ పార్టీది.

**కొత్త తలనొప్పులు..**

ప్రధానంగా గులాబీ పార్టీ హ్యామ్ రోడ్ల నిర్మాణం, హిల్ట్ పాలసీ వ్యవహారాలు కూడా ఇప్పుడు ఆ పార్టీకి కొత్త తలనొప్పులు తెచ్చి పెడుతున్నాయి. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి కోసం హ్యామ్ పద్ధతిలో చేపట్టిన టెండర్లలో అవినీతి జరిగిందని ప్రతిపక్షం గగ్గోలు పెడుతోంది. అయితే అసలు ఈ విధానానికి శ్రీకారం చుట్టింది.. పైలెట్ ప్రాజెక్టుల పేరుతో టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లింది గులాబీ ప్రభుత్వమేనని అధికారికార్డులు చెబుతున్నాయి. కెసిఆర్ హయాంలోనే హిల్ట్ పాలసీకి సంబంధించిన ముసాయిదాలు కూడా తయారయ్యాయి. పాము అధికారంలో ఉన్నప్పుడు రూపొందించిన విధివిధానాలే ఇప్పుడు కాంగ్రెస్ అమలు చేస్తుంటే.. వాటిని అవినీతిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు గులాబీ పార్టీ నేతలు.

**ప్రభుత్వం రివర్స్ కౌంటర్..**

ప్రస్తుతం నాదర్ గుల్ భూముల వ్యవహారంలో తాము చేసిన ఆరోపణలు తిరిగి తమ మెడకే



చుట్టుకుంటుండడంతో గులాబీ పార్టీ శ్రేణులు డిఫెన్స్ లో పడిపోతున్నాయి. సోషల్ మీడియాలో భారీగా ప్రచారం చేసిన అంశాలపై ప్రభుత్వం ఆధారాలతో సహా కౌంటర్ ఇస్తోంది. దీంతో గులాబీ నేతలు, ఆ పార్టీ సోషల్ మీడియా వింగ్ మౌనం పాటించాల్సి వస్తోంది. రాజకీయాల్లో అధికార పక్షాన్ని విమర్శించడం ప్రతిపక్ష బాధ్యత. కానీ వాటికి ఆధారాలు ఉండాలి. హేతుబద్ధత ఉండాలి. తమ హయాంలో జరిగిన లోపాలను కూడా ఇప్పుడు జరిగినట్లుగా ప్రచారం చేయడం వల్ల గులాబీ పార్టీ సెల్ఫ్ గోల్ వేసుకున్నట్లు అవుతుంది. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే భవిష్యత్తులో బిఆర్ఎస్ చేసే నిజమైన విమర్శలను కూడా ప్రజలు నమ్మేస్థితి ఉండదు. ఇది ఒకటికి రెండుసార్లు ఆలోచించుకుంటే మంచిది.

# రావాలి జగన్ కావాలి మావిగన్!

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తేల్చి చెబుతోంది. కొద్ది రోజుల కిందట మచిలీపట్నం - విజయవాడ-గుంటూరు కారిడార్ ను మావిగన్ పేరిట కొత్త రాజధాని ప్రతిపాదన జగన్మోహన్ రెడ్డి చేశారు. దీనిపై అనుకూలత కంటే ప్రతికూలత అధికంగా వచ్చింది. అయినా సరే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు వెనక్కి తగ్గడం లేదు. ఏకంగా ఫ్లెక్సీలు వేసి మావిగన్ కు మద్దతు తెలుపుతున్నారు. 2019 ఎన్నికల్లో 'రావాలి జగన్ కావాలి జగన్' నినాదాన్ని మళ్లీ తెరపైకి తెస్తున్నారు. ఈసారి వినూత్నంగా రావాలి జ'గన్' కావాలి మావి'గన్' అనే కొత్త నినాదాన్ని అందుకున్నారు.

**జగన్ ఇంటి ముందు..**

అయితే మావిగన్ రాజధాని ప్రతిపాదన విషయంలో జరుగుతున్న ప్రతికూల ప్రచారాన్ని నియంత్రించేందుకే ఈ ఫ్లెక్సీల ప్రయత్నం అన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల ఈ ఫ్లెక్సీలు వెలుస్తున్నాయి. ముందుగా ఆ పార్టీ నేత కారుమూరి వెంకట్ రెడ్డి పేరుతో భారీగా ఫ్లెక్సీలు వచ్చాయి. ఇప్పుడు పార్టీ నేత దేవినేని అవినాష్ సైతం ఇదే తరహా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి ఇంటి ముందు తాడేపల్లిలో ఈ ఫ్లెక్సీలతో ఇప్పుడు నింపేస్తున్నారు. సోషల్ మీడియాలో జగన్మోహన్ రెడ్డి పై విపరీతంగా ట్రోల్స్ జరుగుతున్న క్రమంలో ఈ ఫ్లెక్సీలు వెలుస్తుండడం మాత్రం ప్రాధాన్యత సంతరించుకుంది.

**ప్రజలనుంచి వ్యతిరేకత..**

జగన్మోహన్ రెడ్డి మావిగన్ రాజధాని ప్రతిపాదన పై రాష్ట్రవ్యాప్తంగా విపరీతమైన చర్చ నడుస్తోంది. మాట తప్పను మడమ తిప్పను అన్న ఆయన మాటను గుర్తు చేస్తున్నారు ఎక్కువ మంది ప్రజలు. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి అమరావతి రాజధానిని ఎంపిక చేసింది. ఆ సమయంలో జగన్మోహన్ రెడ్డి మావిగన్ ప్రతిపాదన చేయలేదు. 2019 ఎన్నికలకు ముందు కూడా అమరావతి రాజధాని ఉంటుందని



ప్రచారం చేశారు. అందుకే తాడేపల్లిలో ఇల్లు కట్టుకున్నాను అంటూ చెప్పుకొచ్చారు. ఆ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారు. మూడు రాజధానులను తెరపైకి తెచ్చారు. కానీ వాటిని సైతం పూర్తి చేయలేకపోయారు. ఇప్పుడు కొత్తగా మావిగన్ ప్రతిపాదన తీసుకొస్తున్నారు. దీనిపై సొంత పార్టీలో కూడా వ్యతిరేకత ప్రారంభం అయింది. అయితే ప్రతికూల ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మావిగన్ పేరిట ఫ్లెక్సీలు వెలుస్తుండడం విశేషం.

**సీనియర్లలో ఆందోళన..**

అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లు మాత్రం ఈ పరిణామాలపై ఆందోళనతో ఉన్నారు. ఇప్పటికే మావిగన్ ప్రతిపాదనతో పొలిటికల్ గా డ్యామేజ్ జరిగిందని ఎక్కువ మంది భావిస్తున్నారు. ఈ ప్రతిపాదనతో ఉత్తరాంధ్ర నుంచి విపరీతమైన వ్యతిరేకత వస్తోంది. ప్రధానంగా విశాఖ నగర ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరును దుయ్యబడుతున్నారు. అదే సమయంలో గుంటూరు తో పాటు కృష్ణాజిల్లా ప్రజలు ఆక్షేపిస్తున్నారు. ఇప్పటికే ప్రజలు ఆగ్రహంతో ఉంటే ఇప్పుడు ఏకంగా ఫ్లెక్సీలు వేయడంపై మరింత వ్యతిరేకత అయితే ఈ విషయంలో కొందరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యూహాత్మకంగా సైలెన్స్ పాటిస్తున్నట్లు తెలుస్తోంది.

# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గురువారం సాయంత్రం 5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. మొత్తం 296 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేరళ, పుదుచ్చేరిలలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగియగా.. అస్సాంలో ఐదు గంటలకే పూర్తయ్యింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలోని 140 నియోజకవర్గాల్లో 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5గంటల వరకు 75శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది. అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్‌గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలోనూ భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా.. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకే 86శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇది మరింత పెరగనుంది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్‌లలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్‌కు అనుమతించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది.

# బిజెపికి కొత్త తలనొప్పి!

(మొదటి పేజీ తరువాయి)

కానీ వారికి హై కమాండ్ నుంచి పంపిన నిధులు సరిగ్గా అందలేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై హై కమాండ్ కు సైతం ఫిర్యాదులు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. ఆర్థిక లావాదేవీల్లో జరిగిన పొరపాట్లు, నిధుల వినియోగం పై పూర్తిస్థాయి ఆడిట్ నిర్వహించడానికి హైకమాండ్ ఒక ప్రత్యేక దూతను హైదరాబాద్ పంపించినట్లు తెలుస్తోంది. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కీలక నేతలతో సమావేశమైన సదరు నేత నియోజకవర్గాల వారీగా అందిన నిధులు, ఖర్చు చేసిన వివరాలపై ఆరాధిస్తున్నట్లు సమాచారం. లెక్కల్లో తేడాలు వస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హై కమాండ్ స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.

**విభేదాలకు తోడు..**

ప్రస్తుతం బిజెపిలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు ఉంది. తన వెనుక గొయ్యి తవ్వుతున్నారు అంటూ ఆ మధ్యన ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపించిన సంగతి తెలిసిందే. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సొంత పార్టీ వారే ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆయనకు కేంద్ర మంత్రి బండి సంజయ్ తో పడటం లేదు. మరోవైపు గ్రేటర్ ఎన్నికల్లో ఎంపీలకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని ఈటెల రాజేందర్ కోరుతున్నారు. బిజెపిలో జరుగుతున్న పరిణామాలను హైకమాండ్ నిశితంగా పరిశీలిస్తోంది. మొన్న ఆ మధ్యన ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేకంగా ఎంపీలను పిలిచి మాట్లాడారు కూడా. అయినా సరే బిజెపి నేతల వైఖరిలో మార్పు రావడం లేదు. ఇప్పుడు కొత్తగా ఈ నిధుల గోల్ మాల్ వ్యవహారం పార్టీలో హీట్ పెంచుతోంది.

**కొట్టి పారేస్తున్న నేతలు..**

మరోవైపు ఈ నిధుల దుర్వినియోగానికి సంబంధించిన వార్త ఒట్టిదేనని పార్టీ కీలక నేతలు తేల్చి చెబుతున్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నారు. పార్టీని దెబ్బతీసేందుకు ప్రత్యర్థులు చేస్తున్న కుట్రగా అభివర్ణిస్తున్నారు. ప్రతి పైసాకు లెక్క ఉందని వారు వాదిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం మున్సిపల్ ఎన్నికల్లో డబ్బుల వినియోగంపై ఫిర్యాదులు ఉన్నాయి. దీనిపై స్పష్టతనివ్వాల్సిన అవసరం నాయకత్వంపై ఉంది.

# రాజ్యసభ సభ్యుడిగా చింతకాయల విజయ్

నలుగురి పదవీ విరమణ.. ఏపీ నుంచి జూన్లో ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని పదవీ విరమణ చేయనున్నారు. టిడిపి నుంచి సానా సతీష్ సైతం పదవీ సానా సతీష్ కు మరోసారి టిడిపి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది. ఏడాది కిందట ఆయన రాజ్యసభకు ప్రమోట్ అయ్యారు. అప్పట్లోనే మరోసారి అవకాశం ఇస్తామన్న ఒప్పందంతోనే ఆయనకు ఛాన్స్ ఇచ్చారు. అయితే మిగిలిన రాజ్యసభ పదవి చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు విజయ్ కు అవకాశం ఇస్తారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. విజయ్ కు ఇవ్వడం ద్వారా విధేయతతో పాటు బీసీలకు ప్రాధాన్యం ఇచ్చినట్టు అవుతుందని ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

**టిడిపిలోనే అయ్యన్న ఫ్యామిలీ..**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబం అదే పార్టీలో కొనసాగుతోంది. మధ్యలో ఎటువంటి ప్రలోభాలకు గురిచేసినా వారు ఆ ట్రాప్ లో పడలేదు. రాజకీయ ప్రత్యర్థులు ఎన్ని రకాల వేధింపులకు గురిచేసినా వెనుకడుగు వేయలేదు. 1983 నుంచి 2004 వరకు వరుసగా గెలుపొందుతూ వచ్చారు అయ్యన్నపాత్రుడు. మధ్యలో ఒకసారి అనకాపల్లి ఎంపీ కూడా అయ్యారు. 2009, 2019లో ఓడిపోయిన అయ్యన్న 2024 లో గెలిచి అసెంబ్లీ స్పీకర్ అయ్యారు. అయితే అయ్యన్నపాత్రుడుకు మించి ఆయన కుమారుడు విజయ్ టిడిపిలో ఒక సైనికుడిగా పని చేశారు. చంద్రబాబుతో పాటు లోకేష్ దృష్టిలో ఉన్నారు. అందుకే ఆయన పేరును రాజ్యసభకు ఖరారు చేసినట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.

**బలమైన నేతగా..**

యువనేతగా ఉన్న విజయ్ గత 17 సంవత్సరాలుగా టిడిపి అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. నర్సీపట్నంలో అంత తెర వెనుక ఉండి నడిపించారు. మొన్నటి ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంటు స్థానాన్ని ఆశించారు. కానీ వివిధ సమీకరణలో దక్కలేదు. వైయస్సార్ కాంగ్రెస్ ఐదేళ్ల హయాంలో చింతకాయల విజయ్ చాలా రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అక్రమ కేసులు, పోలీస్ వేధింపులు, రాజకీయ దాడులను ఆయన ధైర్యంగా ఎదుర్కొనగలిగారు. పార్టీ గలాన్ని సోషల్ మీడియాలో, క్షేత్రస్థాయిలో బలంగా వినిపించినందుకు జగన్మోహన్ రెడ్డి సర్కార్ చాలా రకాల ఇబ్బందులు పెట్టింది. అయినా బ్రదర్ కూడా పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను నెరవేర్చడంలో ఆయన చూపిన చొరవ చంద్రబాబుతో పాటు లోకేష్ లను ఆకట్టుకుంది. అందుకే ఈసారి చింతకాయల విజయ్ వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. రాజ్యసభ పదవి ఖాయమన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# పొంగులేటి కాదు..పొంగులూటీ



తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్దాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటిందని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు.. ఇదంతా మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకోక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు. ఇవి ప్రభుత్వ భూములు అయితే ఆక్రమణదారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అడిగారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రా పంపించి, కాంపౌండ్ వాల్ కూలగొట్టి, ఆక్రమణలను కూల్చి రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మా మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని మా అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో సీఎం చెప్పారు. అనుమతులు లేకుండా నడుపుతున్నారని రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారు. అంటే సీఎం చెప్పింది తప్పా.. మంత్రి పొంగులేటి చెప్పింది తప్పా.. అదేంటో తెలియాలన్నారు. నాలుగు శాఖల అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చారు. నీ కంపెనీకి మైన్ లేదని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు. సీఎం తప్పు చెప్పారని మంత్రి పొంగులేటి ఎందుకు చెప్పలేదు. నువ్వు పొంగులేటి కాదు.. పొంగులూటీ అని దుయ్యబట్టారు. రెండున్నరేళ్లుగా ఎందుకు భూమిని స్వాధీనం చేసుకోలేదు. ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకోకుండా హైడ్రా ఏం చేస్తుంది. పేదల ఇళ్లపైకేనా హైడ్రా వెళ్తుందని హరీశ్ రావు ప్రశ్నించారు.

# కెసిఆర్‌తో కలిసి రాష్ట్రం కోసం పనిచేస్తా

అధ్యక్షుడు కేటీఆర్ భేటీ అయ్యారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. తన శేష జీవితంలో కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చిందని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తే.. రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడవచ్చని అన్నారు. 27 నెలలుగా చాలా క్షోభ అనుభవించినట్లు వెల్లడించారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసినప్పుడు.. భావోద్వేగానికి గురయ్యాను. బీఆర్ఎస్ కంటే మెరుగైన పాలన అందిస్తారని కాంగ్రెస్‌కు ఓటేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో రాష్ట్రం తిరోగమన దిశలో నడిచింది. 2014లోనే కేసీఆర్ నాయకత్వంలో పనిచేసే అవకాశం వచ్చింది. కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చినా.. కాంగ్రెస్‌లోనే కొనసాగా. రాష్ట్ర అవసరాల కోసం ఇప్పుడు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తా అని జీవన్‌రెడ్డి తెలిపారు. కేసీఆర్ సూచన మేరకు కేటీఆర్ తన ఇంటికి పార్టీలోకి ఆహ్వానించేందుకు వచ్చారని అన్నారు. ప్రజాభిప్రాయం మేరకే బీఆర్ఎస్ లో చేరుతానని వెల్లడించారు జీవన్ రెడ్డి. తనను పార్టీలోకి ఆహ్వానించినందుకు కేసీఆర్, కేటీఆర్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం భావోద్వేగానికి గురి చేసిందని.. ఇవాళ బీఆర్ఎస్ తో కలవడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. గత 20 మాసాలుగా అవమానాలు తట్టుకుని ఓపిక పట్టానని అన్నారు. ఎందరి ప్రభుత్వాలో చూశాను.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం తిరోగమన దిశలో ఉందని అన్నారు జీవన్ రెడ్డి. ప్రజాభిప్రాయం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని..కేసీఆర్ నాయకత్వంలో పని చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు జీవన్ రెడ్డి. కేసీఆర్, జీవన్ రెడ్డి మధ్య నాలుగు దశాబ్దాలకుపైగా స్నేహం ఉంది. గతంలోనూ ఆయన్ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించాం. కాంగ్రెస్‌తో అనుబంధం వల్ల జీవన్‌రెడ్డి గతంలో పార్టీ మారలేదు. ఇప్పుడు మరోసారి జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించాం. రెండ్రోజుల్లో కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి కలుస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసుగు చెందారు. రైతులకు రూ.27 వేల కోట్ల రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారు. హామీలు అమలు చేయకుండా అనవసర మాటలు మాట్లాడుతున్నారు. ఇదిలావుంటే సీఎం రేవంత్ రెడ్డి భాషపై జనాల్లో చర్చ జరుగుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు.

# వైఎస్ మరణం వేళ సిఎం పదవి కోసం ఎత్తులు

**ఆనాడు సంతకాల సేకరణలో జగన్ బిజీ**

**బొత్స కూడా వైఎస్ మృతిపై అనుమానించారు**

**ఒక్క అవకాశం అంటూ రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారు**

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు**

అమరావతి: దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారో చెప్పాలని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓ వైపు వైఎస్ ఆచూకీ తెలియక అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం పాకులాడుతారా? అని ప్రశ్నించారు. ఏం జరిగిందో నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాల సేకరణ చేస్తారా? అని విమర్శించారు. అప్పుడు రిలయన్స్ ఏజెన్సీలపై దాడి చేయించారు. మళ్లీ అదే రిలయన్స్‌ను మంచి చేసుకుని రాజ్యసభ స్థానాలిచ్చారు. చాలామంది సీనియర్ నాయకులు అనేక రకాలుగా మాట్లాడారు. వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని సాక్షాత్తూ బొత్సనే మాట్లాడారు. సభ్య సమాజంలో ఎవరూ ఇలాంటి పనులు చేయరని అనుకున్నాం. ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే.. ఆ పదవి కోసం ఏమైనా చేస్తారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మలచుకుని ఎలా ప్రవర్తించారో చూశాం. తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు ఎలా సేకరించారో చూశాం అని అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. 2019 ఎన్నికల్లో ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని మంత్రి మండిపడ్డారు. రాష్ట్రంపై జగన్‌కు ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు. ఎన్డీఏపై అచంచల విశ్వాసంతో ప్రజలు అధికారం ఇచ్చారని తెలిపారు. 22 నెలల్లోనే కేంద్రం సాయంతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టామని చెప్పారు. 2004లో రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యారని... నాడు వారి ఆర్థిక పరిస్థితి ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. వైఎస్సార్‌ను జగన్ మానసిక క్షోభకు గురిచేసినట్లు చెప్పారు. వైఎస్ చనిపోయినప్పుడు జగన్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. 'వైఎస్సార్ ఆచూకీపై అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం జగన్ పాకులాడతారా? ఏం జరిగిందో నిర్ధారణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు సేకరిస్తారా? ఇతర రాష్ట్రాల్లో జగన్ ఉండాల్సిన అవసరం ఏంటి?' అంటూ మంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు.

# గోదావరి పుష్కరాల్లో ప్రత్ఏక సదుపాయాలు

**పుష్కరాల ఏర్పాట్లపై సి.ఎస్ సమీక్ష**


హైదాబాద్: రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, నిజామాబాద్ కందకుర్తి నుండి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తగు సూచనలు చేశారని, వారి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి, గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. పుష్కర ఏర్పాట్లపై చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే నియమించిన ఈ.ఎన్.సి.లు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పుష్కర పనులను పరిశీలించాలని సూచించారు.

GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు



# డిజిటల్ స్వేచ్ఛ: అపరిమిత అధికారమా? అంతులేని బాధ్యతా?



ఇరవై ఒకటవ శతాబ్దపు ప్రభాతంలో అడుగుపెట్టిన మానవాళికి ఇంటర్నెట్ అనేది కేవలం ఒక సమాచార మాధ్యమం మాత్రమే కాదు అది మన ప్రాణవాయువులాంటి అంతర్భాగమైపోయింది. ఉదయం కళ్లు తెరిచినప్పటి నుండి రాత్రి నిద్రపోయే వరకు మన వేలికొనలు ప్రపంచంతో అనుసంధానమై ఉంటున్నాయి. వ్యాపారం, విద్య, వైద్యం, వినోదం, రాజకీయాలు ఇలా ఏ రంగాన్ని తీసుకున్నా ఇంటర్నెట్ ప్రభావం అనివార్యమైంది. అయితే, స్వేచ్ఛ అనే అందమైన ముసుగులో మనం అనుభవిస్తున్న ఈ డిజిటల్ ప్రపంచం ఎంతవరకు సురక్షితం? అసలు ఈ స్వేచ్ఛకు హద్దులు ఎక్కడ? దాని వెనక ఉండే బాధ్యత ఎవరిది? నేటి వేగవంతమైన సమాజం ముందున్న అత్యంత కీలకమైన ప్రశ్నలివి.


భారతదేశంలో నేటికి 100 కోట్లకు పైగా ఇంటర్నెట్ వినియోగదారులు ఉన్నారంటే, మనం ఎంతటి డిజిటల్ పరివర్తనలో ఉన్నామో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో డిజిటల్ వ్యాప్తి అభూతపూర్వంగా పెరిగింది. పల్లెటూరి రైతు వాతావరణ సమాచారం కోసం యాప్స్ ఆశ్రయిస్తుంటే, విద్యార్థులు ప్రపంచ స్థాయి జ్ఞానాన్ని తమ గదిలోనే పొందుతున్నారు. వ్యాపారులు క్షణాల్లో ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నారు, మహిళలు సోషల్ మీడియా వేదికగా స్వయం ఉపాధిని వెతుక్కుంటున్నారు. ఈ నేపథ్యంలో, ఇంటర్నెట్ యాక్సెస్‌ను ఒక ప్రాథమిక హక్కుగా పరిగణించాల్సిన సమయం ఆసన్నమైందని నిపుణులు గంటాపథంగా చెబుతున్నారు. స్వేచ్ఛ అంటే అరాజకం కాదు. స్వేచ్ఛకు బాధ్యత అనే పునాది ఉంటేనే అది సమాజానికి శ్రేయోభిలాషిగా మారుతుంది. చాలామంది ఇంటర్నెట్ స్వేచ్ఛ అంటే కేవలం ఏ వెబ్‌సైట్ అయినా యాక్సెస్ చేయగలగడం అని పొరబడతారు. కానీ, దాని లోతు చాలా ఎక్కువ. అది భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, గోప్యత హక్కు (Privacy), సమాచారానికి సమానమైన అందుబాటు, మరియు నిర్భయంగా అసమ్మతిని నమోదు చేయగల అవకాశం ఇవన్నీ మిళితమైతేనే అది నిజమైన డిజిటల్ స్వేచ్ఛ అవుతుంది. ఐక్యరాజ్యసమితి సైతం ఇంటర్నెట్ యాక్సెస్‌ను మానవ హక్కుగా గుర్తించింది. అయితే, ఏ హక్కుకైనా హద్దులు ఉంటాయన్నది సనాతన సత్యం. బాధ్యత లేని హక్కు వినాశనానికి దారితీస్తుంది. సోషల్ మీడియా వేదికలు ఈనాడు ప్రజాస్వామ్యానికి సరికొత్త రూపాన్ని ఇచ్చాయి. ఒక సామాన్య పౌరుడు కూడా తన గళాన్ని వినిపించి, లక్షల మంది దృష్టిని ఆకర్షించగలగడం నిజంగా ఒక నిశ్శబ్ద విప్లవం. కానీ ఈ విప్లవానికి ఒక చీకటి కోణం కూడా ఉంది. అదే అబద్ధాల వ్యాప్తి (ఖీఋనివ చీవషం), ద్వేష ప్రసంగాలు (Hate Speech), మరియు సైబర్ వేధింపులు. ఇవి నాణేనికి ఉన్న రెండు పార్శ్వాల వంటివి. 2024 ఎన్నికల సమయంలో మనం గమనించినట్లయితే, సోషల్ మీడియాలో వ్యాపించిన అబద్ధపు వార్తలు ఎంతటి అల్లకల్లోలం సృష్టించాయో స్పష్టమవుతుంది. ఒక మార్ఫింగ్ చేసిన ఫోటో, ఒక ఎడిట్ చేసిన ఆడియో క్లిప్ నిమిషాల్లో కోట్ల మందికి చేరుతున్నాయి. ఇది వ్యక్తుల గౌరవానికే కాదు, దేశ భద్రతకు, సమాజ శాంతికి కూడా ముప్పుగా మారుతోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో గతంలో జరిగిన కొన్ని ఉద్రిక్తతలకు సోషల్ మీడియా ద్వారా వ్యాపించిన తప్పుడు సమాచారమే కారణమని పోలీసు రికార్డులు చెబుతున్నాయి. ఇక్కడ ప్రశ్న ఏమిటంటే స్వేచ్ఛ పేరుతో ఈ అరాజకాన్ని అనుమతించాలా? లేక కఠినమైన నియంత్రణలు విధించాలా? వాట్సాప్ సందేశాలు (భారత్‌లో ప్రతి నిమిషం) 29 లక్షలు .తప్పుడు సమాచారం శాతంసు మారు 23%.తెలుగు రాష్ట్రాల్లో సైబర్ నేరాలు (2023-24)1,200 పైన.సోషల్ మీడియా ద్వారా జరిగిన నేరాల 68%శాతం.ఇంటర్నెట్‌ను నియంత్రించాలని ప్రభుత్వాలు చేసే ప్రయత్నాలు ఎప్పుడూ వివాదాస్పదంగానే ఉంటున్నాయి. శాంతిభద్రతల రక్షణ కోసం ఇంటర్నెట్ షట్‌డౌన్ చేయడం అవసరమని ప్రభుత్వం వాదిస్తుంటే, అది భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడమేనని హక్కుల కార్యకర్తలు మండిపడుతున్నారు. 2023లో భారతదేశంలో 116 సార్లు ఇంటర్నెట్ బంద్ చేయబడింది ఇది ప్రపంచంలోనే అత్యధికం. ఇటీవల అమల్లోకి వచ్చిన ఐటీ నియమాలు (IT Rules), డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం (DPDP Act) వంటివి పౌరుల సమాచారాన్ని రక్షించడానికి ఉపయోగపడతాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే, వీటి అమలులో పారదర్శకత లేకపోతే, ప్రభుత్వం తన విమర్శకులను అణచివేసే ఆయుధంగా వీటిని మార్చుకునే ప్రమాదం లేకపోలేదు. ప్రజాస్వామ్యంలో ఏ చట్టమైనా పౌరుల సమ్మతితో, పూర్తి జవాబుదారీతనంతో ఉండాలి. ప్రభుత్వాల మీదో, టెక్ కంపెనీల మీదో నెపం నెట్టేయడం చాలా సులభం. కానీ ఒక వినియోగదారుడిగా మన బాధ్యత ఏమిటి? ఒక వార్తను చదివినప్పుడు అది నిజమో కాదో ధృవీకరించకుండా ఫార్వార్డ్ చేయడం ఎంతవరకు సమంజసం? అజ్ఞాతంగా ఉన్నాం కదా అని ఎదుటివారిపై అసభ్యకరమైన కామెంట్స్ చేయడం సంస్కారమేనా? ఇంటర్నెట్‌లో అన్నాం కదా, ఎవరికి తెలుస్తుంది అనే నిర్లక్ష్యమే నేడు అనేక నేరాలకు మూలం. పాశ్చాత్య దేశాలలో డిజిటల్ సౌజన్యం (Digital Citizenship) అనే అంశాన్ని పాఠశాల స్థాయి నుండే బోధిస్తారు. మన విద్యా వ్యవస్థలో కూడా ఇంటర్నెట్ వినియోగంలో ఉండాల్సిన నైతికతను చేర్చాలి. ఆన్‌లైన్ గుర్తింపు (ాఅశ్రీఱఅవ ×సవత్‌ఱఎ) ఎంత ముఖ్యమో, అది మన నిజ జీవిత వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుందని నేటి తరం యువతకు అర్థమయ్యేలా చెప్పాలి. ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్), వాట్సాప్ వంటి సంస్థలు నేడు దేశాల కంటే ఎక్కువ శక్తిని కలిగి ఉన్నాయి. మేము కేవలం ఒక వేదికను మాత్రమే అందిస్తున్నాం, అందులో వచ్చే కంటెంట్‌తో మాకు సంబంధం లేదు అని ఇన్నాళ్లూ తప్పించుకున్న ఈ కంపెనీలు ఇకపై జవాబుదారీగా ఉండాల్సిందే. యూరప్‌లో అమలవుతున్న డిజిటల్ సర్వీసెస్ యాక్ట్ (ఋూా) లాంటి చట్టాలు భారతదేశంలో కూడా కఠినంగా అమలు కావాలి. కేవలం ఇంటర్నెట్ బంద్ చేయడం పరిష్కారం కాదు, హానికరమైన అల్గారిథమ్‌లను అరికట్టడమే అసలైన మార్గం. నిజమైన ఇంటర్నెట్ స్వేచ్ఛ అంటే అందరూ మాట్లాడగలగడం మాత్రమే కాదు ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ అభిప్రాయాన్ని పంచుకోగల వాతావరణం ఉండటం. ఒక మహిళ ఆన్‌లైన్‌లో ట్రోలింగ్‌కు భయపడకుండా తన గళం వినిపించగలగడం, ఒక పాత్రికేయుడు వాస్తవాలను నిర్భయంగా రాయగలగడం, ఒక సామాన్యుడు సైబర్ మోసాలకు గురికాకుండా డిజిటల్ లావాదేవీలు చేసుకోగలగడం ఇవే మనం కోరుకోవాల్సిన ఆదర్శవంతమైన పరిస్థితులు.

తుది విశ్లేషణలో, ఇంటర్నెట్ స్వేచ్ఛ అనేది ఒక ఉమ్మడి బాధ్యత. ప్రభుత్వం, టెక్ సంస్థలు, మరియు మనలాంటి వినియోగదారులు ముగ్గురూ కలిసి నిర్మించాల్సిన అందమైన వ్యవస్థ ఇది. స్వేచ్ఛ లేని బాధ్యత భారమవుతుంది, బాధ్యత లేని స్వేచ్ఛ ప్రమాదకరమవుతుంది. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించినప్పుడే మనం ఒక సుస్థిరమైన, న్యాయమైన మరియు గౌరవప్రదమైన డిజిటల్ సమాజాన్ని భవిష్యత్ తరాలకు అందించగలుగుతాం. పౌరులుగా మనం మేల్కొని, విజ్ఞతతో వ్యవహరిద్దాం డిజిటల్ ప్రపంచాన్ని జ్ఞానానికి వేదికగా మారుద్దాం, విద్వేషానికి కాదు!



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

---




## బిడిఎస్పీ నియామకాల్లో అక్రమాల పర్వం

### నిరుద్యోగుల ఆశలపై ఏపిఎం నీళ్లు

### పాతవారికే పెద్దపీట.. డబుల్ శాలరీల దందా!

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో, ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిజినెస్ డెవలప్‌మెంట్ సర్వీస్ ప్రొవైడర్, పైలెట్ ప్రాజెక్టు, క్షేత్రస్థాయి అధికారుల చేతివాటంతో పక్కదారి పడుతోంది. నల్లగొండ జిల్లాలోని ఆరు మండలాలలో, వ్యాపార రుణాల పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించేందుకు, సెక్టార్ కు ఒకరి చొప్పున కొత్తగా రిసోర్స్ పర్సన్లను, అకౌంటెంట్లను నియమించాల్సి ఉండగా, కాని కొందరు ఏపిఎంలు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. కొత్త అభ్యర్థులను ఎంపిక చేయాలన్న ఉన్నతాధికారుల స్పష్టమైన ఆదేశాలను బేఖాతరు చేస్తూ, ఇప్పటికే విధుల్లో ఉన్న ఎంఎస్ అకౌంటెంట్లకు, ఈ అదనపు బాధ్యతలు కట్టబెట్టడం వెనుక, అవినీతి కోణం కనిపిస్తోంది. అర్హులైన నిరుద్యోగులకు మొండిచేయి చూపుతూ, పాతవారికే రెండు జీతాలు అందేలా, చక్రం తిప్పుతున్న ఈ వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైలెట్ ప్రాజెక్టు పేరుతో జరుగుతున్న ఈ అక్రమ నియామకాలపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి, అధికారుల సొంత ఎజెండాకు అడ్డుకట్ట వేయాలని, అర్హులైన కొత్త వారికి అవకాశం కల్పించాలని, స్థానిక మహిళా సంఘాలు, నిరుద్యోగ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

## బొంకూరు అంగన్వాడీ కేంద్రంలో సందడిగా శ్రీమంతాలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు...!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం బొంకూరు అంగన్వాడీ కేంద్రంలో గురువారం గర్భిణులకు శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల బరువులు నమోదు చేసి, ప్రతి నెలా విధిగా పిల్లలను కేంద్రానికి తీసుకొచ్చి బరువులు చెక్ చేయించి బాలామృతం తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముల్కాల శిరీష శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ జ్యోతి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరమ్మ, లక్ష్మి, ఆయా, తల్లులు మరియు చిన్నారులు హాజరయ్యారు.

## బచ్చోడు గ్రామంలో ఐకేపీ సెంటర్ ను ప్రారంభించిన బిబి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి

### మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలయపాలెం మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో నూతన ఐకెపి సెంటర్ను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం తుంబూరు దయాకర్ రెడ్డి బచ్చోడు గ్రామపంచాయతీ నందు ఐకెపి సెంటర్ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం ఎం చైర్మన్ హరినాద్ బాబు, వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, సర్పంచ్ లు మల్లేష్,సంగబత్తుల స్వాతి సుమన్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు రామసహాయం హరిత రెడ్డి అరవింద్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ లు బోడ మంగీలాల్, కొప్పుల అశోక్,మాజీ ఎంపీటీసీ లు శ్రీనివాస్,జిల్లా అధ...

---

### బిజెపి, ఆర్ఎస్ఎస్ లపై విషపూరిత వ్యాఖ్యలు చేసిన

## మల్లికార్జున ఖర్గేను వెంటనే అరెస్ట్ చేయాలి

### కొత్తపేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్



**ఎల్బీనగర్ ఏప్రిల్ 9 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** అసోంలోని శ్రీభూమి జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. నమాజ్ చేస్తున్న సమయంలో ఒక విష సర్పం కనిపిస్తే,నమాజ్ ఆపైనా సరే ఆ పామును చంపాలని ఖురాన్ చెబుతోంది అని అన్నారు.ఇక్కడ ఆ విష సర్పాలు బీజేపీ మరియు ఆర్ఎస్ఎస్ అని, మీరు వాటిని చంపకపోతే మీరు బతకలేరు అని వ్యాఖ్యానించిన ఖర్గేపై తీవ్ర స్థాయిలో మండిపడ్డా భారతీయ జనతా పార్టీ కొత్తపేట్ డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో ఖర్గే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు మరియు అత్యంత హేయమైనవి అని అన్నారు.బీజేపీ, ఆర్ఎస్ఎస్ లను అంతం చేయాలని మీరు పిలుపునిస్తే దేశంలో ప్రజలు మాత్రం కాంగ్రెస్‌నే తుడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నారూ అని ధ్వజమెత్తారు.ఆ ప్రసంగం ప్రజాశాంతికి భంగం కలిగించవచ్చని,తప్పుదారి పట్టిన వ్యక్తులు సంఘ్ పరివార్ సభ్యులను లక్ష్యంగా చేసుకునేలా ప్రోత్సహిస్తున్నదని ఆరోపించారు.ఖర్గే వ్యాఖ్యలు భారతీయ సంస్కృతిని,దేశభక్తి సంస్థలను కించపరిచేలా ఉన్నాయని మండిపడ్డారు.గాంధీ కుటుంబం ఈ వ్యాఖ్యలను సమర్థిస్తోందా అని రాజేష్ కుమార్ ప్రశ్నించారు.ఖర్గే ప్రసంగం విద్వేషపూరితమైనదని ఇది ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమేనని బీజేపీ ఇప్పటికే ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లిందన్నారు.ఇలాంటి విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసేవారిని రాజకీయంగా తుడిచిపెట్టాలి అని ప్రజలకు పిలుపునిచ్చారు.

---

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోండి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సహకార సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని తగిన మద్దతు ధరను పొందాలని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. గురువారం మండలంలోని బోదులబండ, రాజరాంపేట, ముజ్జుగూడెం, పైనంపల్లి గ్రామాలలో సహకార సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏ గ్రేడ్ ధాన్య రకానికి క్వింటాకు 2389 రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి 2369 రూపాయల మద్దతు ధరను అందిస్తుందన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించి తగిన మద్దతు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఎం రాధ, ఏఈఓ ఎం దుర్గాభవాని, సర్పంచులు కట్టెకోల నాగార్జున, అమరగాని ఎల్లయ్య, సొసైటీ మాజీ చైర్మన్ అనంతు కాశయ్య, సొసైటీ పర్సనల్ ఇన్చార్జులు రాజశేఖర్, రవి, సీఈఓ లు వెంకటరత్నం,



రామ్ కోటయ్య, జగదీష్, నాగేశ్వరావు, నాయకులు వేగినాటి లక్ష్మీ నరసయ్య, నల్లాన మల్లికార్జున్ రావు, బాలాజీ తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి

**జనాభా పెరుగుదలకు అనుగుణంగా తాగునీటి అవసరాలు తీర్చాలి • గతానికి ఇప్పటికీ త్రాగునీటి డిమాండ్ బాగా పెరిగింది...**

**ఫ్లో మీటర్ వేస్టేజ్ ని తగ్గించి ట్యాంకులు పంపుల కెపాసిటీ ని పెంచాలి... • త్రాగునీటి సమీక్ష సమావేశంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**చౌటుప్పల్, ఏప్రిల్ 9, క్రైమ్ మిర్రర్:** మునుగోడు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా గతంలో త్రాగునీటి కేటాయింపుల ప్రణాళికలు సరిగా లేవని అందుకే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డిమాండ్ కు తగ్గ సప్లై సరిపోవడంలేదని వీటిని అధిగమించడానికి సమగ్రమైన త్రాగునీటి ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.వేసవిలో తాగునీటి సమస్యలు దళిత కుండా ఉండడానికి తీసుకోవాల్సిన చర్య ల పై గురువారం మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులు, నియోజకవర్గ నాయకులు,చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో ప్రస్తుతం అవసరానికి కావలసిన త్రాగునీటి డిమాండ్ ఎంత ఉంది?సప్లై ఎంత చేస్తున్నారు? సప్లై లో లీకేజీల పరిస్థితి, పంపుల కెపాసిటీ ఎంత?ఓవర్ హెడ్ ట్యాంకుల కెపాసిటీ ఎలా ఉంది అనే విషయాలకు సంబంధించి కూలంకషంగా సంబంధిత అధికారులతో చర్చించారు.మునుగోడు నియోజకవర్గంలో మిషన్ భగీరథ నీటి కేటాయింపులు జరిపినప్పుడు పెరుగుతున్న జనాభా డిమాండ్ కు అనుగుణంగా కేటాయింపులు జరపకపోవడం వల్ల ప్రస్తుతం పెరిగిన జనాభాకు త్రాగునీరు సరిపోవడంలేదని దీనిని అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లాంటి ప్రాంతాల్లో ప్రభుత్వం చూయించే జనాభా లెక్కల కంటే పదుల రెట్లు జనాభా పెరిగిపోయారని మిగతా పట్టణాలలో కూడా జనాభా ప్రస్తుతం పెరిగిన జనాభాతో పాటు భవిష్యత్తులో పెరగబోయే జనాభాకు అనుగుణంగా త్రాగునీటి అవసరాలు తీర్చే విధంగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఒక సమగ్రమైన త్రాగునీటి ప్రణాళికలు రూపొందించాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రస్తుత అవసరాలకు, భవిష్యత్తు అవసరాలకు సరిపడ త్రాగునీరు అందించడానికి కావాల్సిన అంచనాలను రూపొందించాలని తెలిపారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 46.51 ఎం ఎల్ డి త్రాగునీరు అవసరం ఉండగా ప్రస్తుతం 27.8 ఎమ్మెల్డీల మీరు మాత్రమే వస్తుందని ఎమ్మెల్యే కు అధికారులు విన్నవించారు.ఈ గ్యాప్ ను పూడ్చడానికి ఎక్కువ మొత్తంలో త్రాగునీరు వచ్చేలా చేయడానికి కావాల్సిన బల్క్ సప్లై, మోటార్ల కెపాసిటీ పెంపుదల, ఇంట్రా నెట్వర్క్ కెపాసిటీ పెంపు, ఓవర్ హెడ్ ట్యాంకుల పెంపు, డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ కెపాసిటీ పెంపు అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు..ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ జిల్లా ఉన్నతాధికారులతో పాటు ఆయా మండలాల ఇంజనీర్లు, చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీల కమిషనర్లు చైర్మన్లు మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## రాఘవరెడ్డి 11వ వర్ధంతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు లో అమరజీవి నర్రా రాఘవరెడ్డి 11వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మండల మాజీ కార్యదర్శి అరూరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఫ్లోరైడ్ విముక్తి పోరాటంలో మరియు ఎస్ఎల్బీసీ సొరంగంకై సాగిన పోరాటంలో నర్రా రాఘవ రెడ్డి గారు ప్రముఖులని అన్నారు. చట్టసభలలో ఇప్పుడు జరుగుతున్న చర్చలు లాగా ఆరోజు లో లేవని అన్నారు. నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ విముక్తి చేయాలనే తపనతోనే ఎస్ఎల్బీసీ సొరంగం అయితే ఆలస్యం అవుతుందని నార్ల తాతారావు వెంటబెట్టుకుని నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు దగ్గరికి తీసుకెళ్లి లిఫ్ట్ ద్వారా పూర్తి చేయాలని సూచించారు అందుకు అనుగుణంగానే నేటి ఎస్ఎల్బీసీ లిఫ్ట్ స్కీమ్ అని చెప్పారు. ఏ విషయాన్నైనా కులంకూషంగా చర్చించి పరిష్కరించే వారిని చెప్పారు.ప్రజా ప్రతినిధి అంటే నర్రా రాఘవరెడ్డి లాగా నిబద్ధత కలిగి ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, మాటలు చెప్పకుండా కాలయాపన చేయకుండా ప్రజలకు పనిచేసే విధంగా ఉండాలని అన్నారు. తన జీవితమంతా పోరాటాలతో సమస్యలతో కూడుకున్నప్పటికీ వడిదొడ్కు లేకుండా నమ్మకున్న ఆశయం కోసం తుద కంట వరకు నిలబడ్డారని చెప్పారు. ఆయన అధికారులతో చర్చించేటప్పుడు తెలుగు భాషలోనే మాట్లాడేవారని, అధికారులతో కూడా మాతృభాషలోనే ప్రజలకు సమాధానం చెప్పాలని చెప్పే వారని చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి పెద్ద ఊర్లో హైస్కూలు నిర్మాణం చేయించారని, మంచినీటి సమస్య,విద్యుత్ సమస్యలు లేకుండా చూశారని చెప్పారు. ఆరోగ్య సమస్యలతో నాయకత్వం గాని, ప్రజలు అనారోగ్యానికి గురి అయినప్పుడు స్వయంగా వెంటబెట్టుకొని వైద్యం చేయించే వారిని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను తన సమస్యగా అనుకొని వారి సమస్యను వెంటనే పరిష్కరించిన మహనీయుడు నర్రా రాఘవరెడ్డి గారని అన్నారు.నకిరేకల్ ఆరుసార్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గం అభివృద్ధి చేసారన్నారు.ఈ వర్ధంతి కార్యక్రమం లో సిపిఎం మండల కమిటీ సభ్యులు పంది నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు నేలికంటి నర్సింహా శాఖ కార్యదర్శులు అరూరి దుర్గయ్య, సూరకంటి మోహన్ రెడ్డి, అరూరి శంబయ్య, ఆడెపు రమేష్, మామిడి రాములు బొంగు లక్ష్మి నరసింహ స్వామి,కందటి యాదిరెడ్డి గోలి నరసింహ, వట్టిపల్లి యాదయ్య, ఎంపాల లచి రెడ్డి, బొంగు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బూడిద బిక్షమయ్య గౌడ్ సహకారంతో 50 కిలోల బియ్యం అందచేత

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు పన్నీరు నరసింహులు దశదిన కర్మకు ఆర్థిక సహాయంగా ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్యగౌడ్ సహకారంతో తూర్పుగూడెం గ్రామశాఖ నరసింహులు కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ శాఖ అధ్యక్షులు తమ్మలి ఆశయం, గ్రామ ఉపసర్పంచ్ గంగారపు బాలస్వార్విన్,వార్డు సభ్యులు దూడల నరేష్,పాల సంఘం చైర్మన్ ఏదుల నరసింహ, బీసీ సెల్ అధ్యక్షులు బండి నరేందర్,సోషల్ మీడియా కో కన్వీనర్ బండి రాజు గౌడ్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటి చెట్లపై ప్రేమ... పేద రైతులపై కఠిన చర్యలు ఎందుకు..?

**బెల్ట్ షాపులు, గంజాయి పై మౌనం... రైతులపై మాత్రం కఠిన వైఖరి..!**



**రంగారెడ్డి ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలో ఆబ్కారి సీఐ వ్యవహారంపై మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో గల్లీ కొక్క బెల్ట్ షాపులు, గంజాయి విక్రయాలు నిరభ్యంతరంగా కొనసాగుతున్నప్పటికీ వాటిపై చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్న అధికారులు.పేద రైతులను మాత్రం లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**తాటి చెట్ల పేరుతో రైతులపై వేధింపులు**

పంట పొలాల్లో పెరిగిన తాటి చెట్లను తొలగించిన రైతులను ఆబ్కారి పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి ఇబ్బందులకు గురిచేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. జీవనాధారమైన వ్యవసాయం చేసుకునే రైతులపై ఇలాంటి కఠిన చర్యలు తీసుకోవడం అన్యాయమని మండిపడుతున్నారు.అక్రమాలపై చర్యలు ఎక్కడ..? మండలంలో బెల్ట్ షాపులు, గంజాయి విక్రయాలు బహిరంగంగా జరుగుతున్నప్పటికీ వాటిని అరికట్టడంలో నిర్లక్ష్యం చూపుతూ పైసల కోసం పేద రైతులను ఇబ్బందులకు గురిచేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు.ఉన్నతాధికారులు స్పందించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఆబ్కారి పోలీస్ లపై క్షేత్ర స్థాయి లో విచారణ జరిపి ఈ వ్యవహారంపై వెంటనే స్పందించి, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు న్యాయం చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు భద్రతా కార్యక్రమాలను జిల్లాలో విజయవంతం చేయాలి

**అరైవ్ -అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించాలి...**

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 09, క్రైమ్ మిర్రర్:** 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే సోమవారం నుంచి అరైవ్ - అలైవ్ వారోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ - అలైవ్ వారోత్సవాల కార్యక్రమం నిర్వహణపై రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి,సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, డీసీపీలతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ తో కలిసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ - అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన అవసరం ఎంతో ఉందన్నారు.ఈ మేరకు రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. అధికారులు అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

**రోడ్డు భద్రత కార్యక్రమాలను విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. రోడ్డు భద్రత కార్యక్రమాలను జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. ఈ14న అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్ భద్రత ప్రతిజ్ఞ, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.పోలీస్ శాఖ తరపున అర్రైవ్ - అలైవ్ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్టును పెట్టుకోవడం వంటి జాగ్రత్తలు పాటిస్తే రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్సైట్కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# విద్యార్థులకు మేనూ ప్రకారం ఆహారం అందించాలి

## భువనగిరిలోని రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

## యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 9, క్రైమ్ మిర్రర్ :** పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ,మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో అందిస్తున్న మౌలిక వసతులు, బోధన విధానం, ఉపాధ్యాయుల హాజరు, తరగతి గదులను, డార్మెటరీ హాల్ తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడుతూ ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఇంకా ఏమైనా సమస్యలు





ఉన్నాయా అని ఆరా తీశారు. అలాగే భోజన శాలను పరిశీలించి, ఆహారం నాణ్యత, వంటశాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రధానంగా నాణ్యతను పరీక్షించి, వంట సామాగ్రి, సరుకులు, బియ్యం తదితరాలను తనిఖీ చేసి, గడువు తేదీలను సరిచూసుకోవాలన్నారు. పాఠశాల లోని పరిసర ప్రాంతాలు పరిశీలిస్తూ పరిసరాలు, తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే విద్యార్థులలో పాఠ్యాంశాలపై అవగాహన పెంచే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని సూచించారు. పట్టుదలతో కష్టపడి చదివి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్లు అందజేత

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ నియోజకవర్గంలోనే నకిరేకల్ ఫంక్షన్ హాల్ గీతా మందిరంలోఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విప్ వేముల వీరేశం మండల టీచర్లకు చరవాణి లు(సెల్ ఫోనులు )వారి చేతుల మీదుగా అందజేయడంజరిగినది ఇందులో భాగంగా చిట్యాల మండల అంగన్వాడి టీచర్లు పూల గుచ్చాలు అందజేసి సాలువతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమములో సిడి పి ఓ లావణ్య ఏ సిడిపిఓ వెంకటమ్మ సూపర్వైజర్ సునీత అంగన్వా టీచర్లు దాడి అరుణ పైళ్ల పద్మ అపర్ణ జ్యోతి గీత రేణుక పరమేశ్వరి ధనలక్ష్మి లలిత అరుణ దాచేపల్లి జ్యోతి శోభ మమత జానకమ్మ అంగన్వా టీచర్లందరూ పాల్గొనడం జరిగింది

# చలో వరంగల్ అంబేద్కర్ జయంతి వేడుకలకు భారీగా తరలిరండి

### పాలేరు నియోజకవర్గం బీఎస్పీ పార్టీ అధ్యక్షులు ఎన్నబోయిన రమేష్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** వరంగల్ లో ఏప్రిల్ 14న జరిగే అంబేద్కర్ జయంతి సందర్భంగా వరంగల్‌లో నిర్వహించే భారీ కార్యక్రమానికి చలో వరంగల్ అంటూ తిరుమలాయపాలెం మండల,కేంద్రంలో గురువారం పాలేరు నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అధ్యక్షులు ఎన్నబోయిన రమేష్ యాదవ్ పిలుపునిచ్చారు బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకలకు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పాలేరు నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు ఎన్నబోయిన రమేష్ యాదవ్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడుతుంది. గురువారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిగా జరుపుకుంటారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా సభలు, ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. ఈ నేపథ్యంలో వరంగల్‌లో నిర్వహించనున్న అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరించారు అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ వంటి అంశాలపై చర్చలు, సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పాలేరు నియోజకవర్గం నుంచి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే ప్రమాదాల బారిన పడకుండా ఉంటారు

### ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలి

### వాహనదారులకు అవగాహన కల్పించిన కూకట్ పల్లి ట్రాఫిక్ సి.ఐ తిమ్మప్ప



**కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కూకట్‌పల్లి ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందన లభించింది. కూకట్ పల్లి ట్రాఫిక్ సి.ఐ తిమ్మప్ప నాయకత్వంలో ఈ కార్యక్రమం క్రమబద్ధంగా సాగింది. సిఐ తిమ్మప్ప స్వయంగా రోడ్డుపైకి దిగి హెల్మెట్ ధరించని వాహనదారులను ఆపి, వారి ప్రాణ రక్షణలో హెల్మెట్ ఎంత కీలకమో వివరిస్తూ చైతన్యం కల్పించారు. హెల్మెట్ ధరించినప్పటికీ స్ట్రాప్ సరిగా పెట్టుకోని వారికి కూడా జాగ్రత్తలు సూచించారు. పిలియన్ రైడర్ కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేస్తూ, నిబంధనలు పాటిస్తున్న వాహనదారులను అభినందించడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలిపారు. ఇక పాదాచారుల భద్రతపై కూడా సిఐ తిమ్మప్ప ప్రత్యేక దృష్టి సారించారు. సిగ్నల్ వద్ద ఎరుపు దీపం వెలిగినప్పుడు వాహనదారులు తప్పనిసరిగా ఆగి, పాదాచారులు రహదారి దాటే వరకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ట్రాఫిక్ సిబ్బంది చురుకుగా పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పించారు.

# దళితుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

## దళిత మహనీయుల జయంతిని ఘనంగా నిర్వహించాలి

## కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే కృషి చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో కెవిపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం మండల అధ్యక్షుడు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. అనేక దళితవాడలలో నేటికీ ప్రజలు మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో పాలక ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా పాటించాలని




దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం రాజ్యాంగాన్ని రూపొందించిన బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈనెల 11న బహుజన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ప్రతి వాడలో జరపాలని ఈ ఉత్సవాలలో అణగారిన వర్గాల ప్రజలంతా అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం తమ జీవితాలను త్యాగం చేసి పోరాడారని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. దళితవాడల అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధి చేయాలని, ప్రతి దళిత కాలనీలో స్మశాన వాటిక నిర్మించాలని, అర్హులైన ప్రతి దళితుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని బ్యాంకులతో ప్రమేయం లేకుండా వారికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు స్టాలిన్, నాయకులు నూకల కృష్ణయ్య, కాల్వ కోటేశ్వరరావు, అజయ్ కుమార్, ఉపేందర్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ డబల్ బెడ్ రూమ్ సముదాయంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

### ఆచూకీ తెలిసినవారు బాలానగర్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించండి... సీఐ నరసింహారాజు

**బాలానగర్, ఏప్రిల్ 09 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తా డబల్ బెడ్ రూమ్ సముదాయం సమీపంలో గురువారం ఒక అజ్ఞాత వ్యక్తి మృతదేహం పడి ఉందన్న సమాచారంతో బాలానగర్ సీఐ నర్సింహా రాజు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించిన



పోలీసులు, మృతుడి వయస్సు 50-55 ఏళ్ల మధ్య ఉంటుందని, అతను ఎరుపు రంగు టీ షర్ట్, లుంగీ ధరించి ఉన్నాడని వెల్లడించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, మృతుడిని గుర్తించిన వారు వెంటనే 8712663209 లేదా 87126 63200 నెంబర్లను సంప్రదించాలని సీఐ నర్సింహా రాజు కోరారు.

# ఘనంగా ఎన్ ఎస్ యు ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ఎన్ ఎస్ యు ఐ లో ప్రస్థాన నీ ప్రారంభించి దేశ రాజకీయాల్లో అనేకమంది సేవలందిస్తున్నారు

### విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ఎన్ఎస్యుఐ ఎల్లప్పుడూ ముందుంటుంది

### తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ నాయకులు గొల్ల జాన్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 09 (క్రైమ్ మిర్రర్) :** ఎన్ ఎస్ యు ఐ లో తన ప్రస్థానాన్ని ప్రారంభించి అనేకమంది దేశ రాజకీయాల్లో అగ్రస్థానంలో దేశానికి సేవనందిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. మేడ్చల్-మల్కాగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, ఐడిపిఎల్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్, పృధ్వీ రాజ్ అధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ 56వ



ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు కూన రాఘవేంద్ర గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిషోర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, సాధు యాదవ్, వెంకటేష్ బిల్లా, తెలంగాణ రాష్ట్ర నాయకులు రితేష్ రావు, కుందన్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, ఎన్ ఎస్ యు ఐ జెండాను ఆవిష్కరించి, కేక్ కటింగ్ చేశారు. అనంతరం గొల్ల జాన్ మాట్లాడుతూ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఎంతోమంది తొలి తరం నాయకులకు ఎన్ ఎస్ యు ఐ ఒక శక్తివంతమైన వేదికను కల్పించిందన్నారు. ఇక్కడ తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన వారిలో అనేకులు నేడు ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా, ముఖ్యమంత్రులుగా కూడా దేశానికి సేవలందిస్తున్నారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఎన్ ఎస్ యు ఐ లక్షలాది మంది విద్యార్థులకు వారి విద్యాపరమైన ప్రస్థానంలో సహాయపడిందన్నారు. వారిలో అనేకులు ఇప్పుడు దేశ నిర్మాణంలో తమ వంతు కృషి చేస్తున్నారని, విద్యార్థుల సమస్యలను లేవనెత్తడంలోనూ, మన దేశ సామాజిక ఐక్యతను పరిరక్షించడంలోనూ ఎన్ ఎస్ యు ఐ ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ నాయకులు సాయి కిరణ్, విజయ్ రెడ్డి, సాద్విక్, హరి రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ Voice of Anti Corruption

విలేకరులు కావలెను

క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్, కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆతక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.

Email ID: crimemirrorts@gmail.com

9393 44 6188

# ఢిల్లీలో కీలక భేటీ..

- ఉమ్మడి ఖమ్మం జిల్లా రైల్వే సమస్యలపై ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ
- డోర్నకల్– మిర్యాలగూడ, డోర్నకల్ – గద్వాల రైల్వే లైన్ల అలైన్మెంట్ మార్చాలి
- ప్రత్యామ్నాయంగా వెన్నారం, కురవి, అబ్బాయి పాలెం, మరిపెడ, మోతె మీదుగా ఏర్పాటు చేయండి
- కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదుట రహదారి విస్తరణకు భూ మార్పిడి చేపట్టండి
- ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఈడీని కోరిన రామసహాయం
- రైల్వే నుంచి సానుకూల స్పందనతో.. త్వరలోనే పెండింగ్ పనులకు మోక్షం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న రైల్వే సమస్యలపై ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్, రైల్వే బోర్డ్ చైర్మన్, సికింద్రాబాద్ రైల్వే జీఎంలను కలిసిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా గురువారం ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) వికాస్ కుమార్ జైన్ ను కలిసి కీలక సమస్యలను వివరించారు. కొత్త రైల్వే లైన్లు, స్టేషన్ల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల పెంపుపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సానుకూల స్పందన లభించిందని ఎంపీ తెలిపారు.

**ప్రత్యామ్నాయ రైల్వే లైన్లు చేపట్టాల్సిందే..**

పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీదుగా వెళ్ళనున్న డోర్నకల్ – మిర్యాలగూడ, డోర్నకల్ – గద్వాల రీ అలైన్మెంట్ల కోసం గతంలో పలు విజ్ఞాపనలు చేశామని, రైల్వే అధికారులు సర్వే కూడా పూర్తి చేశారని గుర్తు చేశారు. సానుకూల స్పందన నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా వెన్నారం, కురవి, అబ్బాయిపాలెం, మరిపెడ, మోతె మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించారు. ఇందుకోసం వేగవంతంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ నుంచి న్యూ గొల్లగూడెం మీదుగా జాతీయ రహదారి అంశం ప్రస్తావన, భూ మార్పిడి పై విన్నపంరోడ్డు విస్తరణకు కొత్తగూడెం (బీడీసీఆర్) స్టేషన్ వద్ద 4,556 చ.మీ. (5,449 చదరపు గజాలు) రైల్వే భూమి అవసరమని, ఈ భూమికి బదులుగా ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద 9,969.5 చ.మీ. రాష్ట్ర ప్రభుత్వ భూమిని రైల్వేకు ఇచ్చేందుకు సిద్ధమని వివరించారు. ఈ మేరకు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కలెక్టర్ల నుంచి దక్షిణ మధ్య రైల్వేకు 2025, నవం బర్ 14న ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.



## వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలి : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

### త్రాగునీటిపై సమీక్ష సమావేశం



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు లో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా గతంలో త్రాగునీటి కేటాయింపు ప్రణాళికలు సరిగా లేవని అందుకే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డిమాండ్ కు తగ్గ సప్లయ్ సరిపోడం లేదని వీటిని అధిగమించడానికి ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందనీ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. త్రాగునీటిపై క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.మండల నాయకులు పాల్గొన్నారు.

## నార్సింగి లో ఫుట్‌పాత్ ఆక్రమణలపై కఠిన చర్యలు

### 137 ఆక్రమణలు తొలగింపు -- ట్రాఫిక్ సౌలభ్యానికి అధికారుల ప్రత్యేక డ్రైవ్




**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తే వాటిని కూల్చివేయడం జరుగుతుందని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. ఫుట్‌పాత్‌లు, రోడ్లపై పెరిగిన ఆక్రమణలపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. నార్సింగి టౌన్ ప్లానింగ్ ఏసిపి మనోహర్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది నార్సింగి ట్రాఫిక్ పోలీసులు నార్సింగి పోలీస్ స్టేషన్ (లా అండ్ ఆర్డర్) అధికారులతో కలిసి గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌కే గ్రాండ్ హోటల్ నుంచి సబ్–రిజిస్ట్రార్ కార్యాలయం వరకు, అక్కడి నుంచి వైఎస్ఆర్ విగ్రహం వరకు, అలాగే రాయల్ ఫంక్షన్ హాల్ నుంచి నార్సింగి సర్కిల్ వరకు విస్తృతంగా తనిఖీలు చేపట్టి మొత్తం 137 ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన వాటిని కూల్చివేయడం




జరిగిందన్నారు. పాదచారులకు ఇబ్బందులు కలగకుండా చేయడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆక్రమణలపై నిరంతర చర్యలు కొనసాగిస్తామని హెచ్చరించారు....



## నాచేపల్లి సబ్ సెంటర్ ను సందర్శించిన డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ

### నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నేలకొండపల్లి మండలంలోని నాచేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి సబ్ సెంటర్ ను, చెరువుమాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్ ఆకస్మికంగా సందర్శించారు. నూతన బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించి వైద్యాధికారి ఆర్ శ్రావణ్ కుమార్ కు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్డింగ్ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. చెరువుమాదారం పిహెచ్‌సి వార్డు పనులను సమీక్షించి రికార్డులను పరిశీలించారు. నిర్మాణ పనులు అత్యంత పటిష్టంగా ఉండాలని, ఫినిషింగ్ పనులలో సరైన నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు, రోగులకు సరైన సంరక్షణ అందేలా ప్రస్తుతం ఉన్న కేంద్రంలో కొనసాగుతున్న వైద్య సేవలను కూడా మెరుగుపరచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కలిగించేలా స్థానిక వైద్యులు సిబ్బంది అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఆర్ శ్రావణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల విద్యార్థులకు వాటర్ కూలర్ బహూకరణ



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** వేసవి ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి వెంకటేశ్వరరెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం 25 వేల రూపాయల విలువైన 40 లీటర్ల వాటర్ కూలర్ ను గురువారం కళాశాలకు బహుకరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్ ను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వాటర్ కూలర్ ఏర్పాటు ద్వారా విద్యార్థులకు స్వచ్ఛమైన చల్లని నీరు లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెంకటేశ్వరరెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రమేష్, అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన.....



కొండాపూర్ క్రైమ్ మిర్రర్ : కొండాపూర్ డిస్ట్రిక్ట్ ఏరియా ఆసుపత్రిలో రూ. 40.50 కోట్లతో 100 పడకల క్రిటికల్ కేర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన.

ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలను చేరువ చేసే లక్ష్యంతో కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ. 40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న 100 పడకల నూతన క్రిటికల్ కేర్ విభాగం భవన నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ మరియు టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర రాజనర్సింహ , పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధ. కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ , మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు , ఉప్పలపాటి శ్రీకాంత్ , ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి డాక్టర్ క్రిస్టినా , డీ.ఎమ్.ఎచ్.ఓ. శ్రీమతి లలిత దేవి , రాజేంద్రనగర్ ఆర్ డీ ఓ వెంకట్ రెడ్డి , తహసీల్దార్ మహిపాల్ రెడ్డి , పలువురు నాయకులు, అధికారులతో కలిసి పనులకు భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్య రంగ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిర్ణీత కాలవ్యవధిలో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ... పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొండాపూర్ జిల్లా ఆసుపత్రిని ఆధునీకరిస్తున్నామని తెలిపారు. 100 పడకల ఈ క్రిటికల్ కేర్ విభాగం అందుబాటులోకి వస్తే, అత్యవసర స్థితిలో ఉన్న రోగులకు మెరుగైన చికిత్స ఇక్కడే లభిస్తుందని, దీనివల్ల పెద్దాసుపత్రులపై ఒత్తిడి తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఊట్ల కృష్ణ, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, కాకి నిర్మల, కరీం లాలా, మారబోయిన రాజు యాదవ్, రాజేష్ యాదవ్, షేక్ చాంద్ పాషా, జే. బలరాం యాదవ్, తిరుపతి యాదవ్, కే. శివ కుమార్, ప్రసాద్ రావు, సందీప్, మాధవరావు, రమేష్, డా. మల్లేష్, ఫోటోగ్రాఫర్ గణేష్, బసవ రాజు, గణపతి, రవి శంకర్ నాయక్, దిలీప్, డా. రమేష్, గొల్లెం యాదగిరి, వెంకటేష్, గిరి గౌడ్, శ్రీకాంత్ యాదవ్, సత్తిబాబు, రవీందర్ రెడ్డి, సంజు, వసీం, తేజ రెడ్డి మరియు స్థానిక నాయకులు, ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## అత్యాచారం చేసి చంపుతానని బెదిరించిన నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష



**గండిపేట(క్రైం మిర్రర్):** అత్యాచారం చేసి బాధితురాలు ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించిన నిందితుడికి కోర్టు 20 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ఉడంగడ్డ ప్రాంతానికి చెందిన సోమశిల మహేందర్(40) సెంటరింగ్ పని చేస్తుంటాడు. 15--4--2018లో మధ్యాహ్నం 2 గంటల సమయంలో నిందితుడు ఎస్.మహేందర్ బాధితురాలి ఇంటిలోకి ప్రవేశించి, ఆమెను కూర అడిగాడు. ఇంట్లో ఎవరూ లేకపోవడాన్ని గమనించి, అతను తలుపుకు తడిపెట్టాడు. ఫిర్యాదురాలు గట్టిగా కేకలు వేసి అరవగా నిందితుడు తన చేతులతో ఆమె నోరు మూసివేసి అత్యాచారం చేశాడన్నారు. అంతేకాకుండా ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని ఆమెను బెదించాడన్నారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఎల్‌బీనగర్ 13వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి ఎం.వాణి నిందితుడిని దోషిగా నిర్ధారించి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. అలాగే రూ.5,100 జరిమానా విధించారు. బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం మంజూరు చేశారు.

# ఎయిడ్స్ వ్యాధి పై ప్రతి ఒక్కరూ సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ...**

**జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి...**

**డి ఎం,హెచ్ ఓ డాక్టర్ మనోహర్**

**భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీవాణి రవికుమార్**



**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 9, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహిస్తున్న హెల్త్ వీక్ డే--4 లో కార్యక్రమాలలో భాగంగా గురువారం హెచ్ఐవి / ఎయిడ్స్ పై అవగాహన మరియు నివారణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఉదయం 8.00 గంటలకు భువనగిరి పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీవాణి రవి కుమార్ జెండా ఊపి రెడ్ రిబ్బన్ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ జి జి హెచ్ హాస్పిటల్ భువనగిరి నుండి జగదేవ్‌పూర్ చౌరస్తా వరకు హెచ్ఐవి /ఎయిడ్స్ పై అవగాహన కలిగించే నినాదాలతో భారీ ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలి అవగాహన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పలు ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించబడినవి అవి భువనగిరి లో లేబర్ అడ్డా వద్ద హై రిస్క్ గ్రూపులకు హెచ్ఐవి టెస్టింగ్ క్యాంప్ నిర్వహించగా ఇందులో 81 మంది పాల్గొన్నారు. భువనగిరి సబ్ జైల్‌లో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో 8 మంది ఖైదీలకు హెచ్ఐవి పరీక్షలు, సిఫిలిస్ పరీక్షలను నిర్వహించారు.టీబీ స్క్రీనింగ్‌లో 15 మందిని పరిశీలించగా, హెపటైటిస్ బి ౘ సి పరీక్షలు 8 మందికి నిర్వహించారు.అదేవిధంగా, జైలులోని 8 మందిని ఖైదీలకు ఎన్ సీడీ స్క్రీనింగ్ పరీక్షించగా, అందులో 1 వ్యక్తికి హైపర్‌టెన్షన్ గుర్తించబడింది. ట్రాన్స్‌జెండర్‌ల కోసం జిజిహెచ్ యాదాద్రి భువనగిరి వద్ద మైత్రి హెల్త్ క్యాంప్ లో 13 మందికి ట్రాన్స్‌జెండర్‌లకి స్క్రీనింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ డా. మనోహర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి ఒక్కరు ఎయిడ్స్ వ్యాధిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. హెచ్ఐవి వైరస్ శరీరంలోని రోగనిరోధక శక్తిని తగ్గిస్తుందని, ఎయిడ్స్ అనేది ఆ వ్యాధి యొక్క చివరి దశ అని వివరించారు. అసురక్షిత శృంగారం, కలుషిత రక్తం మార్పిడి, మరియు వాడిన సూదులను మళ్లీ ఉపయోగించడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని చెప్పారు. సురక్షిత పద్ధతులు పాటించడం, కొత్త సూదులను మాత్రమే వినియోగించడం ద్వారా దీనిని నివారించవచ్చని సూచించారు. అలాగే ఆర్ట్ చికిత్స ద్వారా హెచ్ఐవి /ఎయిడ్స్ ను నియంత్రణలో ఉంచవచ్చని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో కృషి చేసి యాదాద్రి భువనగిరి జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీ కృష్ణ, డాక్టర్ విజయ్ పటేల్, డాక్టర్ ప్రీతిస్వరూప్, డాక్టర్ సాగరిక, డాక్టర్ డేవిడ్ , శైలజ, సబ్ జైల్ సూపరింటెండెంట్ నెహ్రూ నాయక్, డా. నిరోష, డా. నితిష, డా.గాయత్రి, నీడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ భాను, ఐసీటీసీ సూపర్‌వైజర్ సంపత్, సిబ్బంది, రేంటీసీపీ టీబీ సిబ్బంది, యూపీహెచ్ సి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బాటసారుల దాహార్తిని తీర్చేందుకు వేసవిలో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

### కూకట్ పల్లి జోన్ డీసీపీ రితిరాజ్

**బాలానగర్, ఏప్రిల్ 09 (క్రైమ్ మిర్రర్) :** వేసవి ఎండల నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ రమేష్ రెడ్డి, ఐపీస్ పిలుపు మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు కూకట్ పల్లి జోన్ డీసీపీ రితిరాజ్, ఐపీస్ పేర్కొన్నారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో నర్సాపూర్ చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసినా తాగునీటి కేంద్రాన్ని డీసీపీ రితిరాజ్, బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి తోకలసి గురువారం ప్రారంభించారు. సైబద్రాబాద్ పోలీస్ శాఖ తరపున బాలానగర్ పోలీస్ సిబ్బంది చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని డీసీపీ అభినందించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ చలివేంద్రాలతో బాటసారుల దాహార్తి తీరుతుందని, సేవాదృకృథంతో పోలీసులు ముందుకు వెళ్లి సమాజంలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని, ప్రజల మన్ననలు పొందాలన్నారు. ప్రజలు ఎండలో తిరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ సూచించారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ డిఐ సక్రమ్, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## ఈ నెల 18న గండి మైసమ్మ బస్తీలో హిందూ సమ్మేళనం

### హిందూ సమ్మేళనంలో హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి

### పిలుపునిచ్చిన రమణ మహర్షి ట్రస్ట్ అధ్యక్షుడు ఏమండ్ల మహేందర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 09 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గండి మైసమ్మ బస్తిలో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని రమణ మహర్షి ట్రస్ట్ అధ్యక్షుడు ఏమండ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా హిందూ సమ్మేళనం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ఈ నెల 18 న శనివారం సాయంత్రం 6.00 గంటలకు నిర్వహించనున్నట్లు ఏమండ్ల మహేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. హిందూ సమ్మేళనంలో హిందూ బాంధవులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక పెద్దలు, ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెంబట్లలో 'ప్రథమ్' ఆధ్వర్యంలో భారీ జాబ్ మేళా: ఉచిత శిక్షణతో ఉద్యోగం...!




**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** సారంగపూర్ మండలంలోని పెంబట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 11వ తేదీ, శనివారం నాడు భారీ జాబ్ మేళా మరియు ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ కొలపాక రాధ-రాజు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ 'ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.?ఈ జాబ్ మేళా ద్వారా జగిత్యాల జిల్లాలోని 18 నుండి 30 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న నిరుద్యోగ యువతి, యువకులకు మంచి అవకాశం కలుగుతుంది. ఎంపికైన వారికి మల్టి ఫంక్షనల్ ఆఫీక్ అసోసియేట్, హోటల్ మేనేజ్మెంట్ (ఫ్రంట్ ఆఫీస్, ఫుడ్ ప్రొడక్షన్, ఫుడ్ ౘ బేవరేజ్, హౌస్ కీపింగ్) వంటి కీలక కోర్సుల్లో ఉచితంగా శిక్షణ అందిస్తారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తామని సర్పంచ్ వివరించారు.?పెంబట్ల గ్రామంతో పాటు, చుట్టుపక్కల గ్రామాల యువతి, యువకులు కూడా ఈ అవకాశాన్ని పెద్ద సంఖ్యలో వినియోగించుకోవాలని సర్పంచ్ రాధ కోరారు. ఆసక్తి ఉన్నవారు 11వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి పెంబట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో హాజరుకావాలని సూచించారు.

## 30 పడకలు కాదు.... మునుగోడు 6 పడకల ఆస్పత్రే

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ఎన్నికల ముందు నియోజకవర్గంలో ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటి అమలు చేయలేక పోయారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు..మునుగోడు మండల కేంద్రములో ఓ ప్రయివేట్ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు..డాక్టర్లను ,రోగులను ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు.స్టాఫ్ నర్స్ ,ఫార్మా సిస్ట్ లేక ఇబ్బందులు అవుతున్నాయని ఆయన దృష్టికి తీసుకొచ్చారు.. ఆస్పత్రిలోని రూములను, పరిసరాలను కలియతిరిగి ఆవేదన వ్యక్తం



చేశారు ..ఎన్నికల ముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 30 పడకల ఆస్పత్రిగా మారుస్తామని అన్న మాటలు ఎక్కడ పోయావి అని ప్రశ్నించారు..మునుగోడు మున్సిపాలిటీ చేస్తామని ఓట్లు అడిగి గెలిచి ఇప్పుడు యాది మరిచారని మండిపడ్డారు. .మునుగోడు కు ఇచ్చిన హామీలను అమలు అయ్యేలా చూడాలని,మంత్రి పదవిపై దృష్టి పెట్టీ మునుగోడు సమస్యలను మరచినట్లు ఉందని,మీకు మంత్రి పదవి వస్తె సంతోషమే అన్నారు..ఇప్పటికయినా ఆసుపత్రి పై దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని కోరారు.. మండల అధ్యక్షుడు మందుల సత్యం, పగిళ్ల సతీష్ ,మదనబోయిన పరమేష్, ఈద శరత్ బాబు, సర్పంచులు నకరికంటి మురళి కృష్ణ,జంగిలి సాంబయ్య, మాధగోని అంజయ్య గౌడ్, పూల వెంకన్న,నల్లగొండ అంజి, రాంబాబు,శ్రీశైలం,పందుల రాజేష్, చింతల లోకేష్, గుర్రాల సురేష్, ఎడవల్లి సురేష్, బీసం నరసింహ, విజయ్,సైదులు, ధోటి కరుణాకర్, బండారు శ్రీనివాస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పంచవటి కాలనీలో ఈ నెల 12న హిందూ సమ్మేళన

**గండిపేట(క్రైం మిర్రర్):** పంచవటి కాలనీలోని మున్సిపల్ పార్క్?లో ఈ నెల 12వ తేదీన ఆదివారం హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా గురువారం బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 12వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు రోడ్ నెంబర్ 19/21 మున్సిపల్ పార్క్?లో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి హిందూ సోదరులంతా పెద్ద ఎత్తున హజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సలహాదారులు సీతారాం ధూళిపాల, సెక్రటరీ కె.వి.రామారావు, ప్రెసిడెంట్ బసవరాజు తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎన్.ఎస్.యు.ఐ 56వ ఆవిర్భావ దినోత్సవా వేడుకలు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఎన్.ఎస్.యు.ఐ 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు కేక్ కటింగ్ చేశారు. అనంతరం యువజన సంఘం నాయకులుడిసిసి ఖమ్మం కార్పొరేషన్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ని మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసి ఖమ్మం నగర ఉపాధ్యక్షులుగా పాలకుర్తి నాగేశ్వరావు , డిసిసి ఖమ్మం నగర కార్యదర్శిగా ఎన్నిక కాబడిన గంగిశెట్టి శ్రీనివాసరావు , సంపటం నరసింహారావు , కోనేటి నారాయణ . ఈ సందర్భంగా నగర అధ్యక్షులు దీపక్ చౌదరి వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు . ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేగినాటి ఉదయ్ , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేఖ భార్గవి మొదలు వారు నూతనంగా ఎన్నిక కాబడిన నగర కమిటీని అభినందించారు .

## ఖమ్మం బంజారా భవన్ లో ఘనంగా ప్రపంచం బంజారా దినోత్సవం ..



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం బంజారా భవనం లో ఘనంగా ప్రపంచం బంజారా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఎల్. జేఏసీ రాష్ట్ర సమన్వయ కర్త భూక్యా శోభన్ నాయక్ ప్రసంగిస్తూ ఈ దినోత్సవం బంజారా సమాజం యొక్క గొప్ప సంస్కృతి చరిత్ర సంప్రదాయాలు మరియు సమాజానికి వారు చేసిన సేవలను గౌరవించడానికి మరియు బంజారా ప్రజల ప్రత్యేకమైన భాష రంగు రంగుల సాంప్రదాయ దుస్తులు జానపద కళలు సాంస్కృతిక వరసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసే ఒక గొప్ప వేదిక అన్నారు . అంతే కాక బంజారా సమాజానికి తమ గుర్తింపు భాష మరియు వరసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడానికి ప్రేరణని ఇస్తుందని తెలిపారు . ప్రపంచం వ్యాప్తంగా ఉన్న బంజారా ప్రజల మధ్య ఐక్యత ను బలోపేతం చేస్తుందని మరియు 16కోట్ల గోర్ బంజారా ప్రజలు మాట్లాడే గోర్ భోళి లిపిని ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చవలసిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు ప్రపంచ బంజారా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు అనేక మంది గోర్ బంజారా నాయకులు మాట్లాడుతూ కేవలం 40 నుండి50 లక్షల మంది మాత్రమే మాట్లాడే డోగ్రీ – బోడో వంటి భాషలు భారత రాజ్యాంగం లోని 8వ షెడ్యూల్ లో గుర్తింపు పొందడం విశేషం కానీ 16కోట్ల గోర్ బంజారా ప్రజలు మాట్లాడే గోర్ భోళి భాషను మాత్రం మినహాయించడం అన్యాయం అని అన్నారు . ఈ కార్యక్రమం లో తేజవత్ వెంకట్రాం భూక్యా మంగ్యా నాయక్ బి. రాంబాబు నాయక్ హెచ్ బి నాయక్ ధరవత్ రాములు నాయక్ భూక్యా లచ్చునాయక్ బి కిషన్ నాయక్ డాక్టర్ ఎన్ మంగీలాల్ జాదవ్ వీరు నాయక్ బి హనుమంతు బి కేశ్య నాయక్ అంగోత్ లక్ష్మణ్ నాయక్ జె వీరన్న డి పర్మా నాయక్ ఆర్ కమలాకర్ మూడ్ బాల్సింగ్ డి సాయి నాయక్ బానోత్ మల్సూర్ నాయక్ బి రవి బి నరేష్ బి హర్ష కుమార్ తదితరులు పాల్గొన్నారు .


# కూకట్ పల్లి కి ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలు కావాలని పోరాడి తీసుకువచ్చాం

**జూనియర్, డిగ్రీ కళాశాలలు ఒకే క్యాంపస్ లో ఉండటంతో స్థలం సరిపోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు**

**అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములలో నాలుగు ఎకరాల స్థలాన్ని డిగ్రీ లేదా, జూనియర్ కళాశాలకు కేటాయించాలి**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్మించిన నూతన భవనాన్నీ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**






**కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (క్రైమ్ మిర్రర్) :** పేద విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చదువుకోవాలంటే నాంపల్లి వెళ్లి డిగ్రీ ఇంటర్ చదువుకునే రోజులలో కూకట్ పల్లి కి ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలు కావాలని పోరాడి తీసుకువచ్చానని కూకట్ పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. కళాశాలను కూకట్ పల్లి కి మంజూరు చేసినప్పటికీ మౌలిక వసతులు లేక పోవడంతో విద్యార్థులకు కావాల్సిన బెంచీలు ఇతర సదుపాయాలను ఒక సంవత్సర కాలం పాటు సొంత నిధులను ఖర్చు చేసి అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఆనాడు ముందుచూపుతో చేపట్టిన కళాశాల ఏర్పాటు నేడు తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలో అగ్రగామిగా కూకట్ పల్లి డిగ్రీ కళాశాల ఉండే స్థాయికి చేరిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలలు ఒకే క్యాంపస్ లో ఉండటంతో స్థలం సరిపోక రెండు కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కూకట్ పల్లి హుడా ట్రక్ పార్క్ స్థలంతో పాటు కెపిహెచ్బి, బాలానగర్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయని వాటిలో నాలుగు ఎకరాలు డిగ్రీ లేదా జూనియర్ కళాశాలకు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ నిధులు లేకపోతే సీ ఎస్ ఆర్ నిధులతో భవనాలను నిర్మించేందుకు కృషి చేస్తానని ఏమ్మెల్యే తెలిపారు. భూమి కేటాయించేందుకు కలెక్టర్, విప్ మహేందర్ రెడ్డిలు కృషి చేయాలని కోరారు. కూకట్ పల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్మించిన నూతన భవనాన్నీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భవనాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మనూ చౌదరి తదితర అధికారులు, కళాశాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి, కలెక్టర్ లు మాట్లాడుతూ, నూతన భవనాన్ని నిర్మించి అందుబాటులోకి తీసుకురావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కాలేజీలు, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థలతో పోటీగా నిలిచేలా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్రానికి, జిల్లాకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, సభిహా గౌసుద్దీన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పైప్ లైన్ గ్యాస్ వ్యవస్థ వేగవంతానికి చర్యలు

**నిర్మాణంలో అడ్డంకులు లేకుండా చర్యలు**

**రోడ్లు, జాతీయ రహదారుల వద్ద పనులకు ప్రత్యేక ప్రణాళిక**

**ప్రజల్లో అవగాహన పెంపు**

**ప్రజల సౌలభ్యం దృష్ట్యా గ్యాస్ వ్యవస్థ విస్తరణ**

**త్వరితగతిన అమలు లక్ష్యం**




**క్రైమ్ మిర్రర్, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** జిల్లాలో ఎల్పీజీ గ్యాస్‌కు ప్రత్యామ్నాయంగా పైప్ లైన్ నేచురల్ గ్యాస్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి సూచించారు. గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పైప్ లైన్ గ్యాస్ అమలు పనులు సాఫీగా జరిగేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా రహదారులు, జాతీయ రహదారులు మరియు ఇతర ప్రదేశాల్లో పైప్ లైన్ నిర్మాణ సమయంలో ఎలాంటి అంతరాయాలు లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రజల్లో పైప్ లైన్ గ్యాస్ వినియోగంపై అవగాహన పెంపొందించడం ద్వారా ఎల్పీజీపై ఆధారాన్ని తగ్గించవచ్చని తెలిపారు. నిర్మాణ సమయంలో ఎదురయ్యే సాంకేతిక మరియు పరిపాలనా సమస్యలను శాఖల మధ్య సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో త్వరితగతిన పైప్ లైన్ నేచురల్ గ్యాస్ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రతి శాఖ బాధ్యతగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీ, సివిల్ సప్లయ్స్, ఇంజనీరింగ్ మరియు మిషన్ భగీరథ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో 100 పడకల క్రిటికల్ కేర్ భవన ప్రారంభోత్సవం..

శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ. 40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం భవనం నిర్మాణం పనులకు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య ,వైద్య కుటుంబసంక్షేమ ,సైన్స్, టెక్నాలజీ శాఖామాత్యులు దామోదర రాజనర్సింహ , ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా , డి ఎం లలిత దేవి , రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి , తహసీల్దా ర్ మహిపాల్ రెడ్డి , తాజామాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్, నార్నె శ్రీనివాసరావు ల తో కలిసి శంకుస్థాపన చేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ క్రిటికల్ కేర్ బ్లాక్ శంకుస్థాపన తర్వాత కొండాపూర్ హాస్పిటల్, డయాగ్నస్టిక్స్ హబ్‌ను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,పిఎసి చైర్మన్ గాంధీ సందర్శించారు.వైద్య సేవలు, ల్యాబ్ టెస్టులు, తదితర అంశాలపై పేషెంట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రూ.40 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించబోయే 100 పడకల క్రిటికల్ కేర్ విభాగం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని మన నియోజకవర్గ ప్రజలకు, పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని , పేద ,మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వైద్య చికిత్స కు అవసరయ్యే నాణ్యమైన వైద్యం అందించే దిశగా ముందడుగు వేస్తున్నామని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, అన్ని హంగులతో సకల సౌకర్యాల తో నిర్మించి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ,నాణ్యత విషయం లో ఎక్కడా రాజీపడకూడదని పనులు త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మసీద్ బండలో శేరిలింగంపల్లి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం..

**రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్..**



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** గురువారం రోజు మసీద్ బండలో బీజేపీ కార్యాలయంలో బూత్ కమిటీలు పూర్తి, పార్టీ బలోపేతం చేసేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజిత్ ,రవీందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేష్, ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి , శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండున్నరేళ్లు సమయం ఇచ్చాం, ఏమైనా చేస్తారేమోనని, ఇప్పటికీ ఇంకా అవే మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూనే ఉన్నారు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, దీని కోసం మన నియోజకవర్గంలోని ప్రతి బూత్ లో బూత్ కమిటీలు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు, అలాగే బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీల సభ్యులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు, మనం ప్రజలకు చేరువగా ఉంటే ప్రజల మద్దతు మనకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు, కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను వివరించి వీలైనంత ఎక్కువ మందిని పార్టీ లోకి ఆహ్వానించాలని కోరారు, నాయకులు ,కార్యకర్తలందరూ పార్టీ బలపేతానికి కృషి చేయాలన్నారు, అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి బూత్ లో నిర్వహించాలన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి,అశోక్ కురుమ,రవీందర్ రావు, బుచ్చిరెడ్డి,వసంత్ యాదవ్, కేశవరావు , రామరాజు రాధాకృష్ణ యాదవ్ ,అనిల్ గౌడ్, మాణిక్ రావు, కృష్ణంరాజు,రాజేష్ గౌడ్, పద్మ, సింధు రెడ్డి,బిందు ,విజయలక్ష్మి,దుర్గాప్రసాద్, మొదలగువారు పాల్గొన్నారు.




# హత్యాయత్నం కేసులో మొత్తం నలుగురి అరెస్టు

**గతంలో ఇద్దరిని, గురువారం ఇద్దరిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

**గండిపేట(క్రైం మిర్రర్):** దాడి చేసి తప్పించుకుతిరుగుతున్న మరో ఇద్దరిని అత్తాపూర్ పోలీసులు గురువారం రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాస్త్రీపురం కింగ్స్ కాలనీకి చెందిన షేక్ వసీం(37) పిల్లర్ నెంబర్ 217 వద్ద అర్మాన్ హోటల్ పక్కన పాన్‌షాప్ నిర్వహిస్తున్నాడు. ఈ నెల 2వ తేదీన తెల్లవారుజాము 2 గంటలకు తన పాన్ షాప్ 5 గంటలకు తెరిచే ఉద్దేశంతో అక్కడకు చేరుకున్నారు. సుమారు 4.20 గంటల సమయంలో నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు ఆయన వద్దకు వచ్చి సిగరెట్లు అడిగారు. పాన్‌షాపు ఉదయం 5 గంటల తర్వాతే తెరవగలనని ఆయన వారికి తెలియజేశాడు. దాంతో వారు అసభ్యపదజాలంతో దూషించి, తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించి వెళ్లిపోయారు. కొన్ని నిమిషాల తర్వాత ఆ నలుగురు వ్యక్తులు మరికొందరితో కలిసి తిరిగి వచ్చి మళ్లీ అసభ్య పదజాలంతో దూషిస్తూ హాకీ కర్రలతో, చేతులతో దాడి చేశారన్నారు. దీంతో ఆయన తల, ముఖం, శరీరంలోని ఇతర భాగాలపై రక్తస్రావం అయ్యే గాయాలైయ్యాయన్నారు. వెంటనే అత్తాపూర్‌లోని ఆసుపత్రికి తరలించారు. ఆ తరువాత నిందితుల పేర్లు పటేల్, అబ్రార్ అని ఆయనకు తెలిసిందన్నారు. అంతేకాకుండా ఆ నిందితులు ఉద్దేశపూర్వకంగా తనను హత్య చేయడానికి ప్రయత్నించారని గ్రహించి అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడన్నారు. ఆసిఫ్‌నగర్‌కు చెందిన మీర్ మహమ్మద్ ఆలీ(37), బాలాపూర్ షాహీన్‌నగర్‌కు చెందిన మహమ్మద్ మొయినుద్దీన్(38), తాళ్లగడ్డకు చెందిన మహమ్మద్ ముస్తాక్(28), విజయనగర్ కాలనీకి చెందిన మహమ్మద్ రెహుముద్దీన్‌లుగా గుర్తించి వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. గతంలో మహమ్మద్ ముస్తాక్, మహమ్మద్ రెహుముద్దీన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని మరో ఇద్దరు మీర్ మహమ్మద్ ఆలీ, మహమ్మద్ మొయినుద్దీన్‌లను గురువారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన పల్లె లావణ్య సురేందర్ రెడ్డి



**చౌటుప్పల్,ఏప్రిల్ 9, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు లింగోజిగూడెం కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి మునుగోడు శాసనసభ్యులు కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని గురువారం కలిసి లింగోజిగూడెం గ్రామ సమీపంలోని హైవే రోడ్డుపై అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి మాట్లాడుతూ...లింగోజిగూడెం హైవే రోడ్డును దాటే సమయంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటివరకు సుమారు 25 నుండి 30 మంది వరకు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు తీవ్ర గాయాలకు గురయ్యారని తెలిపారు. ఇటీవల జరిగిన ప్రమాదాలలో గ్రామానికి చెందిన తదితరులు బాధితులుగా ఉన్నారని పేర్కొన్నారు. అలాగే బీహార్,ఒడిశా ప్రాంతాలకు చెందిన పలువురు కూడా ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. ఈ తరచు ప్రమాదాల కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా లింగోజిగూడెం హైవేపై అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం అత్యవసరమని, ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కు అందజేసిన వినతిపత్రంలో ఆమె పేర్కొన్నారు .

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కొనసాగించాలి -ఏలూరి శ్రీనివాసరావు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** టీజీఈజేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం పుణ్యక్షేత్రం మరియు దాని పరి పరిసర ప్రాంతాల అభివృద్ధిని కాంక్షిస్తూ, గతంలో ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఐదు గ్రామ పంచాయతీలను (పురుషోత్తపట్నం, గుండాల పిచ్చికలపాడు, ఎటపాక, కన్నాయిగూడెం మరియు పిచ్చికలపాడు) తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని టీజీఈ జేఏసీ కోరుతున్నది. ఈ నెల 13న సోమవారం (ఏకాదశి)నాడు భద్రాచలంలోని పాత ఆర్ అండ్ బి బిల్డింగ్ మైదానంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భారీ "అభ్యర్థన సదస్సు" అన్ని ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులచే నిర్వహించబడుతుంది. ప్రస్తుతం ఈ ఐదు పంచాయతీల ప్రజలు వైద్య, రెవెన్యూ మరియు ఇతర ప్రభుత్వ సేవల కోసం వందలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోంది. భద్రాచలం పట్టణానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామాలు విలీనమైతేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు, ఈ సదస్సుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మంత్రులు (తుమ్మల నాగేశ్వరరావు గారు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, భట్టి విక్రమార్క గారు), ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నారని, ఉద్యమంలో జర్నలిస్టులు, ఉద్యోగులు ఏ విధంగా పోరాడారో, అదే స్ఫూర్తితో ఈ విలీనం కోసం కూడా పోరాడాలని ఇది కేవలం రాజకీయ అంశం కాదు, భద్రాద్రి రామయ్య భూములను కాపాడుకోవడం మరియు స్థానిక ప్రజల సౌకర్యం కోసం చేస్తున్న సామాజిక బాధ్యత అని, కేంద్ర ప్రభుత్వం మరియు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సానుకూలంగా స్పందించి, శాస్త్రీయంగా ఈ ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు యావత్తు ఖమ్మం






జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు అందరూ ప్రజా ప్రతినిధులని ప్రజలని ప్రజా సంఘాలని ఉద్యమ సంఘాలని విద్యార్థి సంఘాలని జర్నలిస్టుల్ని ప్రొఫెషనల్స్ అందరిని కూడా మేము ఉద్యోగ సంఘాలుగా సమన్వయం చేయడానికి ఒక దండకి దారం ఎలా ఉంటుందో అలా పని చేసేవాళ్ళమే. మీరు ముందు ఉండి నడిపియాలి ఈ ఐదు పంచాయతీలు కూడా వస్తేనే సంపూర్ణమైన ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాద్రి రాము రామాలయం డెవలప్ కావాలన్నా తెలంగాణ భవిష్యత్తు తూర్పు దిశగా పెరగాలన్న ఈ ఐదు గ్రామ పంచాయతీల కీలకం. ఈ ఐదు గ్రామ పంచాయతీలు కూడా సరైన రహదారులు గాని విద్యా వైద్య సౌకర్యాలు గాని ఇవన్నీ ఇబ్బందులు ఉన్నాయి వీటి పరిష్కారానికి ఈ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపాలన్నారు. ఈ అభ్యర్థన సదస్సును విజయవంతం చేయవలసిందిగా అఖిల పక్ష నాయకులను, విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాలను మరియు జర్నలిస్టు మిత్రులను ఉమ్మడి ఖమ్మం జిల్లా టీజీఈజేఏసీ సాదరంగా ఆహ్వానిస్తోందని తెలియజేశారు అనంతరం ఈ కార్యక్రమంలో భద్రాద్రి పునరేగీకరణ విస్తృతస్థాయి అఖిలపక్ష సమావేశ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఈజెఎసి ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, టీజీవో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య,హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీరాస్వామి, టీపీటీఫ్ కార్యదర్శి వెంగలరావు,యుటిఎఫ్ అధ్యక్షలు రంజాన్ , టిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు శేఖర్, ఫోర్త్ క్లాస్ అసోసియేషన్ బాధ్యులు బిక్కు, వెంకటరమణ, హౌస్ బిల్లింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ విజయకుమార్, మున్సిపల్ అసోసియేషన్ సుధాకర్ బుర్రి వెంకటేశ్వర్లు, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీరస్వామి, హెచ్ డబ్ల్యు ఎస్ అధ్యక్షులు రుక్మారావు, జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ కొప్పిశెట్టి సురేష్, పెన్షనర్స్ అసోసియేషన్ వేణు, ఔట్సోర్సింగ్ అసోసియేషన్ బుర్రి వినోద్ కుమార్, మార్కెటింగ్ అసోసియేషన్ ఆంజనేయులు, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అస్లాం, సయ్యద్ జిలాని, టీజీవో నాయకులు సూరంపల్లి రాంబాబు, తాజుద్దీన్, గోపాలకృష్ణ కృష్ణార్జున తిరుపతిరావు, టీఎన్జీఓస్ మహిళా విభాగం చైర్ పర్సన్ మృదుల, నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, ఎర్రమళ్ళ శ్రీనివాసరావు,కోణార్, విక్కిర్యాల శ్రీనివాస్, జెడ్ ఎస్ జైపాల్ మల్లోజు వెంకన్న , పొట్ట పెంజర రామయ్య, కెవి రమణ రవికుమార్ తాళ్లూరు చంద్రశేఖర్, గుడిపూడి శ్రీనివాస్, ఎంవీ వీరయ్య, దుర్గాప్రసాద్, రమణ యాదవ్, ఎర్రమల శ్రీనివాస్ చంద్రశేఖర్ గౌడ్, గజ్జల మృదుల ఎర్ర రమేష్, అజ్మత్ బెగ్, గఫూర్, లింగం సురేష్ , టీజీవో, టీఎన్జీవో, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్స్, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్, ఉద్యోగులు సకల ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## వనజీవి రామయ్య చిత్రానికి గద్దర్ అవార్డు రావడం పట్ల కుమ్మరి శాలివాహన సంఘం హర్షం వ్యక్తం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం జిల్లా వాసి పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపల్లి రామయ్య జీవిత చరిత్ర మీద సినిమా ద్వారా బెస్ట్ షార్ట్ ఫిలిం గద్దర్ అవార్డు రావటం పట్ల కుమ్మరి శాలివాహన ఖమ్మం జిల్లా కమిటీ కుమార్ శాలివాహన బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వనజీవి రామయ్య సినిమా తీసిన టీం కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దరిపల్లి కిరణ్ కానుగుల రాధాకృష్ణ కుదురుపాక నరసయ్య గుమ్మడిదల వెంకటనారాయణ కొలిచలం గీత శనగారపు సత్యనారాయణ గుమ్మడిదల సుబ్బారావు కొల్లూరీ పరశురాములు వన్నాపురం హరినాథ్ బాబు కుడారి సూరిబాబు మల్లెల లక్ష్మీపతి మొగిలిచర్ల వెంకటేష్ ఇలాసాగరపు ప్రసాద్ దరిపల్లి భాస్కర్ రాచర్ల రాజు శాతరాజుపల్లి చందు సోమనపల్లి వీరబాబు పొరల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నోస్ ల్యాబ్ లో ప్రమాదం - ఇద్దరికి గాయాలు






**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం బొంగోనిచెరువు గ్రామ పంచాయతీ పరిధిలోని నోస్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలోని 2వ బ్లాక్ లో జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులకు గాయాలు కావడంతో హైదరాబాద్ లోని డీఆర్ డీఎల్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం గురించి దర్యాప్తు చేయడం జరిగింది. కేసు నమోదు చేసి పూర్తి విచారణ చేయడం జరుగుతుందని ఎస్.ఐ రవికుమార్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిట్యాల ఎమ్మార్వో ఎం విజయకుమార్ ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును,గాయపడిన కార్మికుల ప్రస్తుత పరిస్థితి,చికిత్స ఇతర విషయాల గూర్చి కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద ఘటనపై పూర్తి విచారణ చేయించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మార్వో తెలిపారు.అంతకు ముందు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న పరిసర ప్రాంతాల యువజన నాయకులు కంపెనీ వద్దకు చేరుకొని కంపెనీ నిర్లక్ష్య వైఖరినీ నివసిస్తూ కంపెనీ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ప్రమాదంలో గాయపడిన కార్మికులు లక్ష్మణ్(కొయ్యలగూడెం) వెంకటేశ్వర్లు ఖమ్మంకి చెందినవారనీ కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

## సోషల్ మీడియాకు కట్టడి ఉండాల్సిందే

### మంత్రి నారా లోకేశ్ స్పష్టీకరణ

**అమరావతి,ఏప్రిల్ 9:** మారుతున్న కాలంలో సోషల్ మీడియా వినియోగం విపరీతంగా పెరిగిపోతోంది. దాని దుష్ప్రభావాల నుంచి భావి తరాలను కాపాడుకోవాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ బాధ్యత ప్రభుత్వంపైనా ఉందని నారా లోకేశ్ స్పష్టం చేశారు. పిల్లల డిజిటల్ భద్రత, మహిళల గౌరవంపై మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. 'పిల్లల మానసిక వికాసం దెబ్బతినకుండా ఉండేందుకు సోషల్ మీడియాలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలన్నారు. 13 నుంచి 16 ఏళ్ల వయసు పిల్లలకు కేవలం వారి ఎదుగుదలకు, విద్యకు ఉపయోగపడే కంటెంట్ మాత్రమే అందుబాటులో ఉండేలా విధివిధానాలను రూపొందించాలి. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని విద్వేషాలను చిమ్మేవారిని ఉపేక్షించేది లేదు. మహిళల పట్ల అవమానకరంగా ప్రవర్తించినా, అశ్లీల లేదా విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసినా కఠినమైన చర్యలు తీసుకుంటాం. ఇతర రాష్ట్రాలు, అభివృద్ధి చెందిన దేశాల్లో అమలవుతున్న డిజిటల్ సేఫ్టీ చట్టాలను అధ్యయనం చేసి, ఆంధ్రప్రదేశ్‌లో అత్యుత్తమ విధానాన్ని అమలు చేయాలి. పిల్లలను సోషల్ మీడియా దుష్ప్రభావాలకు దూరం చేయడం ఇప్పుడు అనివార్యం. వారి సృజనాత్మకతను కాపాడుతూనే, సురక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం' అని అన్నారు.

----

# పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన శంషాబాద్ డీసీపీ రాజేష్

## రౌడీ షీటర్లు,సస్పెక్ట్ షీటర్లు,పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా పెంచాలి:డిసిపి

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఐజూ) బి. రాజేష్ ఈరోజు పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతలు, పోలీస్ స్టేషన్ పనితీరును ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కేసుల సమీక్ష పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఆస్తి నేరాలు, తీవ్రమైన నేరాలు (+త్మీుజవ జతీఱవం) మరియు పెండింగ్‌లో ఉన్న కేసుల రికార్డులను డీసీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. దర్యాప్తులో ఉన్న ముఖ్యమైన కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తుపై ఆదేశాలు సాక్ష్యాధారాల సేకరణలో నాణ్యతను పెంచాలని, కేసులను త్వరితగతిన పరిష్కరించాలని దర్యాప్తు అధికారులకు (×ాం) దిశానిర్దేశం చేశారు.నిఘా పెంపు రౌడీ షీటర్లు,సస్పెక్ట్ షీటర్లు మరియు పాత



నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.విజిబుల్ పోలీసింగ్ ,పెట్రోలింగ్ వాహనాల పనితీరు, డయల్-100 కాల్స్ స్పందన, నైట్ పెట్రోలింగ్ మరియు బీట్ పోలీసింగ్‌ను సమీక్షించారు. సున్నితమైన ప్రాంతాల్లో పోలీసుల ఉనికి కనిపించేలా (Visible Policing) చేయాలని, రాత్రి సమయాల్లో గస్తీని ముమ్మరం చేయాలని సూచించారు. ప్రజా స్నేహపూర్వక పోలీసింగ్: ప్రజల ఫిర్యాదుల పట్ల సానుకూలంగా స్పందించాలని, బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. క్రమశిక్షణ, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని కోరారు.అదేవిధంగా పాత పోలీస్ స్టేషన్ ప్రాంత సందర్శన తనిఖీలో భాగంగా డీసీపీ పహాడీషరీఫ్ పాత పోలీస్ స్టేషన్ ప్రాంతాన్ని సందర్శించారు. ఆ ప్రాంగణాన్ని మరియు పరిసరాలను పరిరక్షించేందుకు తగిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మీ నారాయణ రెడ్డి సబ్ ఇన్‌స్పెక్టర్లు దయాకర్ రెడ్డి,లక్ష్మయ్య, ఫైసల్ అహ్మద్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల కూల్చివేత అనుమానాస్పదం: వెంటనే విచారణ జరగాలి

జాతీయ రహదారి విస్తరణకు సంబంధం లేకుండానే కూల్చివేత ఎందుకు?

అధికారుల నిర్లక్ష్యం వల్లే కబ్జా యత్నం

కలెక్టర్ స్పందనపై తీవ్ర అసంతృప్తి

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన తప్పదు

ఎంపీ రఘునందన్ రావు డిమాండ్



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 09:** పట్టణ నడిబొడ్డున ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నం జరుగుతోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. ఈ క్రమంలోనే పాఠశాల భవనాన్ని రాత్రికి రాత్రి కూల్చివేయడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. ఈ ఘటనపై కలెక్టర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం శ్రీనగర్ కాలనీలో మంగళవారం రాత్రి కూల్చివేసిన పాఠశాల భవనాన్ని బీజేపీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను ఫోన్ చేసి కలెక్టర్, డీసీపీకి ఫిర్యాదు చేసే వరకు కూల్చివేతలు కొనసాగాయని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణకు పాఠశాల అడ్డంకి కాకపోయినా ఎందుకు కూల్చివేశారో, ఎవరి ఆదేశాలతో ఈ చర్య జరిగిందో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పాఠశాల ప్రహరీ ముందు ఉన్న దుకాణాలు తొలగించకుండా, ప్రహరీకి పది అడుగుల దూరంలో ఉన్న భవనాన్ని రాత్రికి రాత్రి కూల్చివేయడంపై ఆయన



ప్రశ్నలు లేవనెత్తారు. 1962కు పూర్వం నుంచే అక్కడ పాఠశాల ఉందని, భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన ఆధారాలు, సర్వే రిపోర్టులు తన వద్ద ఉన్నాయని తెలిపారు. భూమి విషయంలో కొందరు సృష్టించిన వివాదం కోర్టుల్లో కొట్టివేయబడిందని గుర్తు చేశారు. పాఠశాల స్థలాన్ని కాపాడాల్సిన అధికారులు కబ్జాదారులకు అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించిన ఆయన, కలెక్టర్ స్పందనపై ఆగ్రహం వ్యక్తం



చేశారు. వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింగరావు, బీజేపీ నాయకులు ఈర్ల రాజు ముదిరాజ్, శ్రీనివాస్ గుప్తా, బైండ్ల కుమార్, శంషాబాద్ రాజు ముదిరాజ్, కొండా లక్ష్మణ్, సుజాత, బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.